టాప్ న్యూస్

నా కోసం యుద్ధం చేస్తే...
నేను తూటాకైనా ఎదురెళ్తా...
- రష్మిక ఆసక్తికర కామెంట్స్



08

రాష్ట్రపతితో కలిసి ఆఫ్రికా పర్యటనకు డీకే అరుణ
- భారత అధికారిక ప్రతినిధి బృందంలో డీకే అరుణకు స్థానం
- అంతర్జాతీయ వేదికపై తెలంగాణ మహిళా నాయకత్వానికి గుర్తింపు
- ప్రపంచ ప్రగతిలో తెలంగాణ పాత్ర డీకే అరుణ



02

ఆట మొదలైనప్పుడు నేనేంటో చూపిస్తా...
- కాంగ్రెస్, బిఆర్ఎస్ లపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హాట్ కామెంట్స్



02


Follow: @ANNTELUGU

09-11-2025

ANN తెలుగు

# మహా పత్రిక

ఆదివారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 321 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM




కంది రామచంద్రారెడ్డి
వీకెండ్ అనాలసిస్

## తిట్టుకు తిట్టు.. బాష బాధ

జూబ్లీహిల్స్ లో ఆఖరాట. మంగళవారం ప్రజలు ఓట్లేయనున్నారు. అయితే ఆఖరాటలో నేతలు నోటిని పదునుగా ప్రయోగిస్తున్నారు. ఒకప్పుడు, కేసీఆర్ స్వయంగా బాషను ఆయుధంగా వాడి తన రాజకీయ బలాన్ని పెంచుకున్నాడు. అప్పట్లో ఆయన మాటల్లో జ్వాల, ధిక్కారం, ప్రజా ఆవేశం ఉండేది. ఆ భాష హద్దులు దాటి.. రాజకీయ దుమారం రేపేది. ఉద్యమసమయంలో తెలంగాణ రాష్ట్ర వ్యతిరేకులను దూషించేందుకు ఉపయోగించిన బాషను స్వరాష్ట్రంలోనూ కేసీఆర్ రాజకీయ ప్రత్యర్థులపై ఉపయోగించగా, దీనిని అడ్డుకునేవారే లేరా.. అని ప్రత్యామ్నాయ వర్గం ఎదురుచూస్తున్న తరుణంలో అంతకుమించిన కౌంటర్లతో రేవంత్ ఫుల్ క్రేజ్ సంపాదించుకున్నాడు. రేవంత్ పోరాటపటిమ, తిట్టుకు తిట్టు.. యుద్ధానికి యుద్ధం పంథానే కాంగ్రెస్ ను మళ్ళీ లేపి నిల్చోబెట్టింది. ఇపుడు ఉప ఎన్నికల వేళ రేవంత్ బాషపై గులాబీనేతలు అభ్యంతరం వ్యక్తం చేయడంపై బిజెపి నేతలు కూడా విస్మయం వ్యక్తం చేస్తున్నారు. నాడు బీజేపీ నేతలు కూడా కేసీఆర్ నోటికి బలైన వారే. యుద్ధతంత్రంలో గెలుపు కోసం రాజకీయపార్టీలు అన్ని రకాల టక్కుటమార విద్యలు ప్రదర్శించడం సహజం. హుజూరాబాద్ కోసం తెచ్చిన దళితబంధు స్కీం, మునుగోడు కోసం తెచ్చిన నలుగురు ఎమ్మెల్యేల కొనుగోలు హైడ్రామా, వందమంది ఎమ్మెల్యేల మోహరింపు ఇలాంటివి ప్రజల మది నుండి ఇంకా చెరిగిపోలేదు. ఇపుడు జూబ్లీహిల్స్ లో రాజకీయపార్టీలు ప్రజల జ్ఞాపకశక్తికి పరీక్ష పెడుతున్నాయి. రాజకీయాలలో పరిస్థితులే విజయాన్ని, గమ్యాన్ని నిర్దేశిస్తాయి.

- తాజా రాజకీయ పరిణామాలపై ఎఎన్ఎన్ సిఈవో, జర్నలిస్ట్ కంది రామచంద్రారెడ్డి వీకెండ్ ఎనాలసిస్

ఎడిటోరియల్ పేజీ 4లో



## బుల్లెట్ కంటే బ్యాలెట్ పవర్ ఫుల్

- నక్సల్స్ మూమెంట్ అంతరించే దశకు వచ్చింది
- సోషల్ మీడియాని నియంత్రించాల్సిన అవసరం ఉంది
- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కీలక వ్యాఖ్యలు

వివరాలు 2లో

బీహార్‌లో పిల్లలు డాక్టర్లు కావాలా?

## దోపిడీదారులు కావాలా?

- 15 ఏళ్ల పాలనలో జంగిల్ రాజా బీహార్‌కు చేసింది ఏమీ?
- ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ హాట్ కామెంట్స్

వివరాలు 2లో

| స్టాక్ మార్కెట్ | |
|---|---|
| సెన్సెక్స్ ↗ | 83,216.28 |
| నిఫ్టీ ↗ | 25,492.30 |

| బంగారం ధరలు | |
|---|---|
| 24 క్యారెట్ | 1,22,020 |
| 22 క్యారెట్ | 1,11,850 |
| సిల్వర్ (కేజీ) | 1,52,500 |

ఈరోజు చికెన్ ధరలు

| | చికెన్ | స్కిన్ లెస్ | బోన్ లెస్ |
|---|---|---|---|
| 1 కేజీ రిటైల్ ధర ₹ | 190 | 230 | 250 |
| హోల్ సేల్ ధర ₹ | 170 | 220 | 240 |

ఈరోజు గుడ్డు ధరలు

| | 1 పీస్ | ట్రే |
|---|---|---|
| ఎన్ఈసీసీ గుడ్డు ధర ₹ | 5.85 | 175.5 |
| హోల్ సేల్ గుడ్డు ధర ₹ | 5.85 | 175.5 |
| రిటైల్ గుడ్డు ధర ₹ | 6.2 | 186.03 |

# రూ.60,799 కోట్లతో కొత్త రోడ్లు

## తెలంగాణ సర్కార్ గ్రీన్ సిగ్నల్

ప్రతిపాదనలో మరో 28 వేల కోట్ల రూపాయల పనులు
తెలంగాణ రాష్ట్ర చరిత్రలో కనీ విని ఎరగని రికార్డు
రహదారుల నిర్మాణంతో బహుళ జాతి సంస్థలకు కేంద్రంగా తెలంగాణ
లక్షల కోట్ల పెట్టుబడులు.. లక్షలాదిమంది యువతకు ఉపాధి



**హైదరాబాద్, మహా :** తెలంగాణ సర్కారు భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు రూ.60,799 కోట్లతో రోడ్లను నిర్మించాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు నిధుల మంజూరు సర్కార్ ఆమోద ముద్ర వేసింది. సీఎం బర్త్ డే రోజే ఈ భారీ నిర్ణయాన్ని ప్రకటించారు. రహదారుల నిర్మాణానికి నిధుల మంజూరు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్రాభివృద్ధి కోసం, జీడీపీ పెరుగుదల లక్ష్యంగా, ప్రధానంగా మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి రాష్ట్ర చరిత్రలోనే కనీవిని ఎరగని రీతిలో ఒకేసారి 60,799 వేల కోట్లతో రాష్ట్రంలో రహదారుల నిర్మాణం చేపడుతున్నట్టు రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. వీటితోపాటు మరో 28 వేల కోట్లతో చేపట్టనున్న మన్ననూరు నుంచి శ్రీ శ్రీశైలం వరకు, ఫ్యూచర్ సిటీ నుంచి బందరు పోర్ట్ వరకు చేపట్టనున్న గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు ప్రతిపాదనలో ఉన్నాయని తెలిపారు.

మిగతా 2లో


### మరో రూ.28వేల కోట్లకు ప్రతిపాదనలు

వీటితో పాటుగా అదనంగా మరో రూ. 28 వేల కోట్లతో చేపట్టనున్న పనులు ప్రతిపాదనలో ఉన్నాయని మంత్రి వెంకటరెడ్డి తెలిపారు. రూ. 8 వేల వేల కోట్లతో మన్ననూరు నుంచి శ్రీశైలం వరకు 52 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి ప్రతిపాదనలు తుది దశకు చేరాయన్నారు. దేశానికే తలమానికంగా మారనున్న ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్ట్ వరకు గ్రీన్ ఫీల్డ్ హైవే అని పేర్కొన్నారు. రూ. 20 వేల కోట్లతో నిర్మించనున్న ఈ రహదారి నిర్మాణంతో రాష్ట్ర ముఖచిత్రమే మారుతుందని తెలిపారు. భవిష్యత్తులో రహదారులపై ప్రమాదాలు జరగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# సీఎం రేవంత్‌కు శుభాకాంక్షల వెల్లువ

## మోదీ, సోనియా, రాహుల్, మమత విషెస్

రాష్ట్ర వ్యాప్తంగా జన్మదిన వేడుకలు
చిరంజీవి, మహేష్ బాబు, జూనియర్ ఎన్టీఆర్ సహ ప్రముఖుల విషెస్



**హైదరాబాద్, మహా:** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పుట్టినరోజు. సందర్భంగా రేవంత్ రెడ్డికి ప్రముఖులు పుట్టినరోజు శుభకాంక్షలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినశుభాకాంక్షలు చెబుతూ ఎక్స్ లో పోస్ట్ చేశారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ఫోన్ చేసి నేరుగా శుభాకాంక్షలు తెలిపారు.

మిగతా 2లో



## అధికారిక ఉత్సవంగా కోటి దీపోత్సవం

జాతీయ గుర్తింపు ఇవ్వాలని ప్రధానికి లేఖ రాస్తా...

- వచ్చే సంవత్సరం నుంచి అధికారిక ఉత్సవంగా నిర్వహిస్తాం: సీఎం రేవంత్
- ఎన్టీవీ టీవీ ఆధ్వర్యంలో 'కోటి దీపోత్సవం' వేడుకలు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సతీ సమేతంగా హాజరు

04

# నేటితో ప్రచారం బంద్

## అంతా గప్ చుప్

**జూబ్లీహిల్స్, మహా:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం ఆదివారం సాయంత్రం ముగియనుంది. మంగళవారం పోలింగ్ జరగనుంది. 4లక్షల మంది ఓటర్లున్న ఈ నియోజకవర్గంలో ప్రధానపార్టీలన్నీ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఈ ఉప ఎన్నిక రాగా, సిట్టింగ్ సీటు కోసం బీఆర్ఎస్, సిటీపై పట్టుకోసం కాంగ్రెస్ హోరాహోరీ తలపడుతున్నాయి. కాంగ్రెస్ తరుపున సీఎం ప్రచార క్యాంపెయిన్ నిర్వహించగా,



బీఆర్ఎస్ తరుపున కేటీఆర్ అన్నీ తానై వ్యవహరించారు. ఉప ఎన్నిక కావడంతో పోలింగ్ శాతం భారీగానే నమోదవుతుందని అంచనా వేస్తున్నారు.



## ఈనెల 14 తర్వాత రాష్ట్రంలో తుఫాన్

ఎగిరేవారి తోకలు కత్తిరిస్తాం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, మహా :** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా శనివారం ఎర్రగడ్డలో నిర్వహించిన రోడ్ షోలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ‘‘ఈనెల 14 తర్వాత రాష్ట్రంలో తుఫాన్ రాబోతోంది. ఎవరెవరు ఎగురుతున్నారో.. వాళ్ల తోకలు కత్తిరిస్తాం.. ఆకు రౌడీలను రేవంత్ రెడ్డి కూడా కాపాడలేడు.. చరిత్రలో హిట్లర్ వంటి నియంతలే పతనమైపోయారు.. రేవంత్ రెడ్డి ఎంత’’ అని కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.


# బీజేపీ చెప్పు చేతుల్లో ఈసీ!

బీజేపీ కుట్రలను కాంగ్రెస్ బయటపెట్టినా ఏకపక్షంగా వ్యవహరిస్తోంది
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పక్కా జిల్లాల ఓటర్లు
గతంలో బీజేపీ సహకారంతో బీఆర్ఎస్ గెలుస్తూ వచ్చింది
టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, మహా:** దేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీసే విధంగా బీజేపీ అవకతవకలకు పాల్పడుతోందని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర విమర్శలు చేశారు. గాంధీ భవన్‌లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఓటు చోరీలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిరంతరం పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు.

మిగతా 2లో



# బుల్లెట్ కంటే బ్యాలెట్ పవర్ ఫుల్

## నక్సల్స్ మూమెంట్ అంతరించే దశకు వచ్చింది

### సోషల్ మీడియాని నియంత్రించాల్సిన అవసరం ఉంది

### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కీలక వ్యాఖ్యలు



**ఢిల్లీ, మహా:** మొదట్లో నక్సల్‌కు ప్రజల మద్దతు ఉండేదని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తెలిపారు. అయితే, బుల్లెట్ కంటే బ్యాలెట్ పవర్ ఫుల్ అని ఉద్ఘాటించారు. సోషల్ మీడియాని నియంత్రించాల్సిన అవసరం ఉందని చెప్పుకొచ్చారు. శనివారం బీజేపీ సీనియర్ నాయకుడు ఎల్కే అద్వానీ జన్మదినం సందర్భంగా ఢిల్లీలోని ఆయన నివాసానికి వెంకయ్య నాయుడు వెళ్లి కలిశారు. అనంతరం మీడియాతో వెంకయ్య నాయుడు మాట్లాడారు. భారత రాజకీయాల్లో మహోన్నత వ్యక్తి, ఉక్కు మనిషి శ్రీ లాల్ కృష్ణ అద్వానీ పుట్టినరోజు ఈరోజు అని తెలిపారు. ఎల్కే అద్వానీకి జన్మదిన శుభాకాంక్షలు చెప్పడానికి తాను ఢిల్లీ వచ్చానని పేర్కొన్నారు వెంకయ్య నాయుడు. ఎల్కే అద్వానీ క్రౌడ్ పుల్లర్‌గా ఉండే వారని అభివర్ణించారు. 2014లో నరేంద్రమోదీ శకం మొదలు పెట్టాల్సి వచ్చిందని గుర్తుచేశారు. అప్పటికే గుజరాత్ మోడల్‌పై దేశవ్యాప్తంగా చర్చ జరిగిందని తెలిపారు.

**అంతరించిపోయే దశకు నక్సల్స్ మూమెంట్..**

అమెరికాలో పరిస్థితి దాదాపుగా మారిందని అన్నారు. ఆయా ఎన్నికల్లో భారతీయ సంతతి వాళ్లు గెలుస్తున్నారని తెలిపారు. ఇండియా ఇతర దేశాలతో పోలిస్తే చాలా తెలివైనదని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. నక్సల్స్ మూమెంట్ దాదాపు అంతరించిపోయే దశకు వచ్చిందని.. ఇది మంచిదేనని చెప్పుకొచ్చారు. నక్సల్స్‌పై కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఓటర్ల జాబితాను సరి చూసుకోవాల్సిన బాధ్యత ఎన్నికల సంఘానిది మాత్రమే కాదని.. ఆయా రాజకీయ పార్టీలది కూడా అని సూచించారు. ఓటర్ల జాబితాలో కూడికలు, తీసివేతలు సహజమేనని.. వాటిని రాజకీయ పార్టీలు పరిశీలించుకోవాలని పేర్కొన్నారు వెంకయ్య నాయుడు.

# ఆట మొదలైనప్పుడు నేనేంటో చూపిస్తా...

## కాంగ్రెస్, బిఆర్ఎస్ లపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హాట్ కామెంట్స్

**హైదరాబాద్, మహా:** కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆట మొదలైనప్పుడు తానేంటో చూపిస్తానని ఆయన హాట్ కామెంట్స్ చేశారు. శనివారం మీడియాతో కిషన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల కాళ్ల క్రింద ఉన్న భూమి కదలాలన్నారు. తెలంగాణ బిడ్డలు బలిదానం చేసుకున్నది కెసీఆర్ కాళ్ల క్రింద తెలంగాణ ఉండటానికి కాదన్నారు. బలిదానాలు కాంగ్రెస్ కు వ్యతిరేకంగా జరిగాయన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు మజ్లిస్ పెత్తనం చేస్తోందన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు ప్రజలు బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉందన్నారు. మార్పు కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. రెక్కాడితే డొక్కాడని ప్రజల కోసం బీజేపీ పోరాడుతోందన్నారు. పేదల గూడు కూల్చితే ఊరుకోమని ఆయన ధ్వజమెత్తారు. వచ్చే ఎన్నికల్లో డబుల్ ఇంజిన్ సర్కారు రావాలంటే ప్రజలు ఇపుడు బీజేపీ పక్షాన నిలవాలన్నారు. ఘనమైన బడ్జెట్ తో ఏర్పడిన తెలంగాణను బీఆర్ఎస్ ప్రభుత్వం దివాలా తీయించిందన్నారు. వచ్చే ఎన్నికల్లో డబుల్ ఇంజిన్ సర్కార్ రానుందని, దీనికి జూబ్లిహిల్స్ ఉపఎన్నికలో విజయం నాంది పలుకనుందని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# రాష్ట్రపతితో కలిసి ఆఫ్రికా పర్యటనకు డీకే అరుణ

## భారత అధికారిక ప్రతినిధి బృందంలో డీకే అరుణకు స్థానం


### అంతర్జాతీయ వేదికపై తెలంగాణ మహిళా నాయకత్వానికి గుర్తింపు

### ప్రపంచ ప్రగతిలో తెలంగాణ పాత్ర డీకే అరుణ

**మహబూబ్ నగర్, మహా:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆఫ్రికాలో జరిపే అధికారిక పర్యటనలో మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ పాల్గొననున్నారు. భారత ప్రతినిధి బృందంలో సభ్యురాలిగా ఆమె ఈ పర్యటనకు ఎంపికయ్యారు. జాతీయ, అంతర్జాతీయ వేదికలపై తెలంగాణకు ప్రాతినిధ్యం వహించే ఈ కీలక పర్యటన ద్వారా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా వాణిజ్యం, వ్యవసాయం, సాంకేతికత, సాంస్కృతిక మార్పిడి వంటి కీలక రంగాల్లో భారత్, ఆఫ్రికా దేశాల మధ్య సహకారాన్ని పెంపొందించడంపై ప్రధానంగా చర్చలు జరపనున్నారు. తెలంగాణ మహిళా నాయకత్వాన్ని ప్రపంచ వేదికపై నిలబెట్టేందుకు ఇదొక గొప్ప అవకాశంగా డీకే అరుణ భావిస్తున్నారు. గ్రామీణాభివృద్ధి, మహిళల పురోగతి, రైతుల సంక్షేమం కోసం ఆమె చేసిన సేవలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిన నేపథ్యంలో ఈ పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ, "ప్రపంచ ప్రగతిలో తెలంగాణ పాత్రను మరింత బలంగా నిలబెట్టడమే నా లక్ష్యం. ఈ పర్యటన ద్వారా మహిళలు, రైతులు, యువతకు ఉపయోగపడే అవకాశాలను మన రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తాను" అని తెలిపారు.

# రూ.60,799 కోట్లతో

# కొత్త రోడ్లు



(మొదటిపేజీ తరువాయి)

శనివారం దీనిపై ప్రభుత్వం తరుపున వరుస ప్రకటనలు విడుదల చేశారు. వీటి ద్వారా లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రానున్నాయని, లక్షలాది మంది గ్రామీణ యువతకు ఉపాధి కలగనుందని తెలిపారు. ప్రపంచంలోని పెట్టుబడిదారులంతా తెలంగాణ రాష్ట్రానికి తరలివచ్చేలా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం అవుతున్నాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులు రహదారుల నిర్మాణంతో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోకి పెద్ద సంఖ్యలో పరిశ్రమలు రానున్నాయన్నారు. ఫలితంగా లక్షల కోట్ల పెట్టుబడులు, లక్షలాదిమంది రాష్ట్ర యువతకు ఉపాధి లభించనుందని తెలిపారు.

**8 లైన్లుగా హైదరాబాద్ -విజయవాడ హైవే**

అబ్దుల్లాపూర్ మెట్ ఇండస్ట్రియల్ పార్కు నుంచి విజయవాడ వరకు ఉన్న హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిని 8 లైన్ల రహదారిగా విస్తరించనున్నామని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. ప్రస్తుతం నాలుగు లైన్లుగా ఉన్న జాతీయ రహదారిని ఎనిమిది లైన్లుగా విస్తరిస్తున్నామన్నారు, ఇందులో ఆరు లైన్లు ప్రధాన రహదారి కాగా రెండు సర్వీసు రోడ్లని తెలిపారు. రహదారి వెంట ఉన్న గ్రామీణ ప్రాంత ప్రజల సౌకర్యార్థం, రోడ్డు ప్రమాదాలు నివారించడమే లక్ష్యంగా సర్వీస్ రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణానికి రూ. 10,400 కోట్లు ఖర్చు చేయనున్నట్టు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర గతిని మార్చే రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి రూ. 36 వేల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఆరు లైన్లుగా నిర్మించబోతున్న రీజినల్ రింగ్ రోడ్డు అన్ని జిల్లాలను కలుపుతుందన్నారు. ఈ రహదారి నిర్మాణానికి 50 శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని వివరించారు. రహదారులు లేని గ్రామీణ ప్రాంతాల్లో కొత్త రోడ్ల నిర్మాణం. సింగిల్ రోడ్డు ఉన్నచోట డబుల్ రోడ్ల నిర్మాణం.హ్యామ్ ప్రాజెక్టుకు రూ. 11,399 కోట్లతో త్వరలోనే టెండర్లు పిలుస్తున్నామని మంత్రి తెలిపారు. ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకొని రహదారుల నిర్మాణానికి అనుమతులు ఇస్తామన్నారు.









# సీఎం రేవంత్‌కు శుభాకాంక్షల వెల్లువ

## మోదీ, సోనియా, రాహుల్, మమత విషెస్

### రాష్ట్ర వ్యాప్తంగా జన్మదిన వేడుకలు

### చిరంజీవి, మహేష్ బాబు, జూనియర్ ఎన్టీఆర్ సహా ప్రముఖుల విషెస్

(మొదటిపేజీ తరువాయి)

ఏపీ సీఎం చంద్రబాబు, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ , తమిళనాడు సీఎం స్టాలిన్, కర్నాటక సీఎం సిద్దరామయ్య, డిప్యూటీ సీఎం డికె శివకుమార్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా తెలంగాణ సీఎంకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. సినీ ప్రముఖులు చిరంజీవి, మహేష్‌బాబు, జూనియర్ ఎన్టీఆర్ తో పాటు దర్శకులు, ప్రముఖులు, దిగ్గజాలందరూ సీఎంకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తలు సీఎం జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. చేవెళ్ళ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు అలెగెపల్లి శ్రీనివాసయాదవ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు కట్టారు. ఆదిలాబాద్ లో కంది శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో భారీగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. కల్వకుర్తి నేత సుంకిరెడ్డి రాఘవేంద్రరెడ్డి సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.









# బీహార్‌లో పిల్లలు డాక్టర్లు కావాలా? దోపిడీదారులు కావాలా?

## 15 ఏళ్ల పాలనలో జంగిల్ రాజా బీహార్‌కు చేసింది ఏమీ? .. ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ హాట్ కామెంట్స్



**బీహార్, మహా:** బీహార్ సార్వత్రిక ఎన్నికల పోరు రసవత్తరంగా సాగుతోంది. ప్రధాన పార్టీలు ఈ ఎన్నికలపై ఫోకస్ పెట్టాయి. ఇప్పటికే బీహార్‌లో మొదటి దశ ఎన్నికలు ముగియగా.. అక్టోబర్ 11న రెండో దశ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో అధికార, విపక్ష పార్టీలు హోరాహోరీగా ప్రచారాలు చేస్తున్నాయి. ఈ క్రమంలోనే సీతామర్హిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ పాల్గొని మాట్లాడారు. బీహార్ విద్యార్థులకు మేము ల్యాప్‌టాప్‌లు ఇందిస్తే వాళ్లు రివాల్వర్లు ఇస్తున్నారంటూ ఆర్జేడీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. "విద్యార్థులకు మేము కంప్యూటర్లు, ఫుట్‌బాల్, హాకీ స్టిక్‌లు ఇస్తున్నాం. ఆర్జేడీ మాత్రం ప్రజలకు రివాల్వర్లు ఇవ్వడంపై మాట్లాడుతోంది. ప్రజలు తుపాకుల ప్రభుత్వం కావాలని కోరడం లేదు. ఆర్జేడీ ఎన్నికల ప్రచారంలో జంగిల్‌రాజ్ పాటలు, నినాదాలు వింటే షాక్ అవుతారు. పిల్లలను దోపిడీదారులుగా మార్చేందుకు ఆర్జేడీ నేతలు యత్నిస్తున్నారు.

**డాక్టర్లు కావాలా లేదా దోపిడీదారులు కావాలా?**

బిహార్‌లో పిల్లలు డాక్టర్లు కావాలా లేదా దోపిడీదారులు కావాలా?. మన పిల్లలను చెడ్డవాళ్లుగా చేయాలనుకునేవారిని మనం గెలిపిస్తామా?. కాంగ్రెస్,ఆర్జేడీకి పరిశ్రమలకు సంబంధించి ఏ,బీ,సీ,డీలు కూడా తెలియవు. కానీ పరిశ్రమలను మాత్రం ఎలా మూసివేయాలో తెలుసు. జంగిల్ రాజా 15 ఏళ్ల పాలనలో బీహార్‌లో పెద్ద ఆస్పత్రి గానీ.. వైద్య కళాశాల కానీ ఏర్పాటు చేయలేదు. సీఎం నితీశ్ కుమార్ నేతృత్వంలో ఎన్‌డీఏ కూటమి వచ్చాకే ఇక్కడి ప్రజలకు నమ్మకం వచ్చింది. పెట్టుబడిదారులు బీహార్‌కు వచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను నిందించిన వాళ్లను ఎన్నికల్లో శిక్షించాలి." అంటూ ఓటర్లను కోరారు.



# బీజేపీ చెప్పు చేతుల్లో ఈసీ!

(మొదటిపేజీ తరువాయి)

ఈ పోరాటంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమానికి ఇప్పటివరకు 5 కోట్ల మందికిపైగా ప్రజలు మద్దతు తెలిపారని వెల్లడించారు. లోక్‌సభతో పాటు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ చేసిన అవకతవకలను కాంగ్రెస్ పార్టీ ఆధారాలతో సహా నిరూపిస్తోందని మహేష్ గౌడ్ పేర్కొన్నారు. కర్ణాటకలోని మహదేవ్‌పుర నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలో జరిగిన భారీ తప్పిదాలు, బీజేపీ చేసిన మోసాలను రాహుల్ గాంధీ ఆధారాలతో సహా బయటపెట్టినా ఎన్నికల సంఘం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కూడా బీజేపీ చేసిన కుట్రలను రాహుల్ గాంధీ స్పష్టమైన రుజువులతో నిరూపించారని ప్రస్తావించారు.

**జూబ్లీహిల్స్ లో పక్క జిల్లాల ఓటర్లు..**

హర్యానాలో 25 లక్షలకుపైగా నకిలీ ఓటర్లు, 5 లక్షల డూప్లికేట్ ఓటర్లు, వందలాది తప్పుడు చిరునామాలు, వేలాది తప్పు ఫోటో వివరాలు ఉన్నాయని మహేష్ గౌడ్ వెల్లడించారు. ఒకే మహిళ ఫోటోతో 22 ఎంట్రీలు, 100 ఓటరు కార్డులు ఉన్నట్టుగా రాహుల్ గాంధీ నిర్ధారించారని ఆయన వివరించారు. ఇదే తరహాలో బీహార్‌లో కూడా బీజేపీ సహకారంతో "సర్" పేరుతో సంబంధం లేని ఓట్లను తొలగించిందని ఆయన విమర్శించారు. ఓటు చోరీ ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే చర్యగా ఆయన అభివర్ణించారు. ప్రస్తుత ఎన్నికల సంఘం బీజేపీ చెప్పుచేతుల్లో ఉందని, ఏకపక్షంగా వ్యవహరిస్తోందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రాహుల్ గాంధీ బిహార్‌లో ప్రారంభించిన 'ఓటు అధికార్ ర్యాలీ' బీజేపీలో వణుకు పుట్టించిందని మహేష్ గౌడ్ అన్నారు. హర్యానాలో అనుసరించిన ఫార్ములాను ఉపయోగించి బీజేపీ ఇప్పుడు బీహార్‌లో గెలవాలని ప్రయత్నిస్తోందని ఆయన విమర్శించారు. గతంలో జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో పక్క జిల్లాల ఓటర్లను నమోదు చేసి, బీజేపీ సహకారంతో బీఆర్ఎస్ గెలిచిన ఉదాహరణను ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. హర్యానా, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో జరిగిన ఓటు చోరీలను ప్రజలు అర్థం చేసుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. "ఇందిరా గాంధీ ఏనాడు అవకతవకలకు పాల్పడలేదు. ఓటు హక్కును కాలరాసే హక్కు ఎవరికీ లేదు" అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, అల్లం భాస్కర్, హనుమంతు రావు, లింగం యాదవ్, గజ్జి భాస్కర్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# సీఎం మాటల్లో ఓటమి భయం

- జన్మదినం సందర్భంగా ప్రజలకు మీరిచ్చే గిఫ్ట్ ఏంటి?
- బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్

**హైదరాబాద్, మహా:** జూబ్లీహిల్స్ నియోజకవర్గ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటమి భయం కనిపిస్తుందని బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ ఎద్దేవా చేశారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయం నుంచి మాట్లాడిన లక్ష్మణ్.. సీఎం మాటల్ని బట్టే కాంగ్రెస్ ఓటమి భయం అర్థమవుతుందన్నారు. సీఎం ఫ్రస్టేషన్‌లో బీజేపీపై నిందలు వేస్తూ ఫేక్ ప్రచారం చేస్తున్నారు. రేవంత్ ఈ ఎన్నికలకు ఎందుకు దడుసుకుంటున్నారు?, మీ వైఫల్యాలు తప్పించుకునేందుకు మాపై నిందాల?, ఇంటికొక్క ఉద్యోగం అంటూ....మీ మిత్రుడు బిహార్ లో హామీ ఇచ్చారు. 7 కోట్ల మంది ఉన్న బీహార్ లో ఇంటికొక ఉద్యోగం సాధ్యమేనా?, మీ జన్మదినం సందర్భంగా ప్రజలకు మీరిచ్చే గిఫ్ట్ ఏంటి?, కాంగ్రెస్, బీఆర్ఎస్ చెట్టపట్టలు వేసుకొని అధికారాన్ని పంచుకున్నారు. 20 శాతం ఓట్ల కోసం ఇంకా దిగజారి మాట్లాడితే 80 శాతం ఉన్న ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం' అని హెచ్చరించారు.

# ఢిల్లీలో భట్టి ఇంట్లో ఐటీ రైడ్స్

## మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు

- బీజేపీతో ఢిల్లీలో రేవంత్ రెడ్డి చీకటి రాజకీయాలు
- ఆయన ఢిల్లీ పోతే ఎవర్ని కలిసేది.. ఎవరి కారులో తిరిగేది తెలుసు
- మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు




**హైదరాబాద్, మహా:** ఢిల్లీలోని భట్టి విక్రమార్క ఇంట్లో ఐటీ రైడ్స్ జరిగితే, ఆ వార్త బైటికి రాకుండా ఎందుకు తొక్కి పెట్టారని మాజీ మంత్రి హరీష్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. గుర్గావ్ లోని భట్టి విక్రమార్క అత్తగారి ఇంట్లో ఐటీ రైడ్స్ జరిగి, హార్డ్ డిస్కులు, కంప్యూటర్లు తీసుకెళ్తే ఎక్కడా ఒక్క వార్త కూడా ఎందుకు రాలేదన్నారు. పొంగులేటి మీద ఈడీ రైడ్స్ జరిగితే కూడా సప్పుడు లేదన్నారు. దీన్ని బట్టి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి బీజేపీతో చీకటి ఒప్పందం ఉందని క్లియర్ గా అర్థం చేసుకోవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. శనివారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డిది నోరా మోరా?. ఏది పడితే అది మాట్లాడుతున్నారని హరీశ్ రావు అంటూ మండిపడ్డారు. బస్తీ దవాఖానాల్లో డాక్టర్లకు జీతాలు, రోగులకు మందులు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకొవడంలేదన్నారు. టీఎస్ఐపాస్ అధికారిక వెబ్ సైట్లో కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో రూ.20,192 కోట్ల పెట్టుబడులు వచ్చాయని పేర్కొన్నారు. కానీ రేవంత్ రెడ్డి రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చానని అబద్ధాలు చెప్తున్నాడని ఏకీపారేశారు. ఆనాడు మా పాలనలో కేటీఆర్ కృషితో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు క్యూ కడితే.. ఈనాడు కాంగ్రెస్ పాలనలో యూరియా కోసం రైతులు క్యూ కడుతున్నారంటూ మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఎద్దేవా చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్స్ బకాయిలపై రేవంత్ రెడ్డికి హరీష్ రావు సవాల్ విసిరారు. ఈ ప్రభుత్వం రూ.8 వేల కోట్ల పైగా ఫీజు రీయింబర్స్‌మెంట్స్ కాలేజీలకు బకాయిలు పెట్టిందన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్స్ రెండేళ్ల నుండి పెండింగ్ పెడితే ప్రైవేట్ కాలేజీ యాజమాన్యం బ్రతిమలాడారన్నారు. చివరికి సమ్మె చేస్తామని అంటే వాళ్ల మీద రేవంత్ రెడ్డి గుండాగిరికి దిగాడన్నారు.

**రెవెన్యూను మేం పెంచాం**

మా బీఆర్ఎస్ ప్రభుత్వం కరోనా వచ్చినా కష్టమొచ్చినా రూ.20508 కోట్ల రూపాయలు ఫీజు రీయింబర్స్‌మెంట్స్ చెల్లించిందని మాజీ మంత్రి హరీశ్ రావు గుర్తు చేశారు. 201415లో తెలంగాణ ప్రభుత్వ రెవెన్యూ రూ.62 వేల కోట్లు ఉంటే.. అదే 2023లో రూ.2.30 లక్షల కోట్లుగా పెరిగిందన్నారు. మా హయంలో తెలంగాణ ప్రభుత్వ రెవెన్యూను 4 రెట్లు పెంచామన్నారు. ఆ 10 ఏళ్లలో 2 ఏళ్లు కరోనా మహమ్మారి వచ్చిని కూడా తెలంగాణను ప్రగతి పథంలో తీసుకెళ్లామన్నారు. మేము 10 ఏళ్లలో 4 రేట్లు పెంచితే, రేవంత్ రెడ్డి 2 ఏళ్లలో మైనస్ చేశాడని హరీష్ రావు ఫైర్ అయ్యారు.

# ఆటోను ఢీకొన్న పాఠశాల బస్సు




**మొయినాబాద్ మహా:** ప్రమాదవశాత్తు ఓ ఆటోను ప్రైవేటు పాఠశాలకు చెందిన బస్సు ఢీకొట్టింది. ఎవరికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని అజీజ్నగర్ రెవెన్యూలో ఉన్న క్రిక్ సైడ్ ఇంటర్నేషనల్ పాఠశాలకు చెందిన బస్సు విద్యార్థులను ఎక్కించుకొని చేవెళ్ల వైపు శనివారం సాయంత్రం వెళ్తుండగా మార్గమధ్యలో జేబీఐఈటీ చౌరస్తాలో యూటర్న్ తీసుకుంటున్న మొయినాబాద్ ప్రాంతానికి అఖిల్ ఆటోను బస్సు ప్రమాదవశాత్తు ఢీకొట్టింది. దీంతో అటో డ్రైవర్ అఖిల్ కు స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదానికి కారణమైన బస్సులో విద్యార్థులు ఉన్నారు. వారికి ఎలాంటి గాయాలు కాలేవు. వారిని వేరె బస్సులో అక్కడి నుంచి తరలించారు. ఆటో డ్రైవర్ అఖిల్ సమీపంలోని భాస్కర ఆసుపత్రిలో చిన్నపాటి గాయాలతో చికిత్స పొందుతున్నారు. రోజూ ఇదే రహదారిపై ప్రమాదాలు జరుగుతుండడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# డిసెంబర్ 1 నుంచి పార్లమెంట్ సెషన్స్

- మొత్తం 19 రోజుల పాటు శీతాకాల సమావేశాలు
- ప్రజా సమస్యలు, దేశ అభివృద్ధి అంశాలపై చర్చ, కొత్త చట్టాలు: కిరణ్ రిజిజు
- అసాధారణంగా ఆలస్యం.. బిల్లులు ఆమోదించాల్సిన అవసరం లేదా?: జైరాం రమేశ్ కౌంటర్

**ఢిల్లీ, మహా:** పార్లమెంట్ శీతాకాల సమావేశాల తేదీలు ఖరారయ్యాయి. డిసెంబర్ ఒకటో తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు శనివారం ప్రకటించారు. డిసెంబర్ 1వ తేదీ నుంచి 19వ తేదీ వరకు శీతాకాల సమావేశాల వరకు జరుగుతాయని వెల్లడించారు. సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఎక్స్ వేదికగా పలు వివరాలు పంచుకున్నారు. డిసెంబర్ ఒకటో తేదీ నుంచి 19వ తేదీ వరకు పార్లమెంటు సమావేశాలు నిర్వహించాలనే కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదం తెలిపినట్లు కిరణ్ రిజిజు చెప్పారు. రాబోయే పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేసే అర్థవంతమైన ఫలితాలను నిర్ధరించడం లక్ష్యంగా పెట్టుకున్నాయని ఆయన చెప్పారు.

**చర్చలు అనుమతించాల్సిన అవసరం లేదేమో: జైరాం రమేశ్**

ఈ సమావేశంలో కీలక బిల్లులు, ఆర్థికాంశాలపై చర్చలు, ప్రశ్నోత్తరాలు జరగనున్నాయి. ప్రతిపక్షాలు అనేక అంశాలపై కేంద్రానికి లోతైన ప్రశ్నలు సంధించే అవకాశం ఉంది. గత సమావేశాల్లో లాగానే ఈసారీ రాజకీయ వేడి రగిలే అవకాశం ఉంది. ఈ శీతాకాల సమావేశాలు 18వ లోక్‌సభకు మరింత కీలకమని, ప్రజా సమస్యలు, దేశ అభివృద్ధి అంశాలపై చర్చ జరిగి, కొత్త చట్టాలు రూపొందే అవకాశం ఉందని రిజిజూ చెప్పారు. పార్లమెంట్ సమావేశాలు సఫలం కావాలని, ప్రజలకు మేలు చేకూర్చాలని ఆశిస్తున్నామని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి తన సందేశంలో పేర్కొన్నారు. అయితే పార్లమెంట్ శీతాకాల సమావేశాలను అసాధారణంగా ఆలస్యం చేసిందని, కుదించిందని కాంగ్రెస్ పేర్కొంది. ప్రభుత్వానికి లావాదేవీలు చేయాల్సిన పని లేదని, బిల్లులు ఆమోదించాల్సిన అవసరం లేదని, చర్చలు అనుమతించాల్సిన అవసరం లేదేమోనని వ్యాఖ్యానించింది. ఈ సంవత్సరం శీతాకాల సమావేశాలు కేవలం 15 పని దినాలు మాత్రమే ఉంటాయని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ పోస్ట్ పెట్టారు.

# డిసెంబర్ 26న హలో కామ్రేడ్ ఛలో ఖమ్మం...

భారత గడ్డపై సిపిఐ పార్టీకి 100 సంవత్సరాలు

- డిసెంబర్ 26వ తేదీన ఖమ్మంలో భారీ బహిరంగ సభ
- పార్టీ శ్రేణులు కదలిరండి సభను విజయవంతం చేయండి
- సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య




**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జి కే రామస్వామి అధ్యక్షతన, చేవెళ్ల నియోజకవర్గ నాలుగు మండలాల కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరై మాట్లాడుతూ... భారత దేశంలో 1925 డిసెంబర్ 26వ తేదీన ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ ప్రాంతంలో, భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు చేయడం జరిగిందని, పేదల కోసం బడుగు బలహీన వర్గాల కోసం కార్మిక కర్షక శ్రేయస్సు కోసం సమసమాజ స్థాపన కోసం ఏర్పడిన పార్టీయే భారత కమ్యూనిస్టు పార్టీ పార్టీ అని తెలిపారు. ఎన్నో త్యాగాలు ఎన్నో పోరాటాలు ఎన్నో భూ పోరాటాలు ఎంతోమంది ప్రాణ త్యాగాల చరిత్ర ఉన్న పార్టీ సిపిఐ పార్టీ అని, డిసెంబర్ 26వ తేదీన ఖమ్మం పట్టణంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని, పార్టీ శ్రేణులు కార్మికులు కర్షకులు రైతులు పార్టీ శ్రేయోభిలాషులు పార్టీ అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పాలమాకుల జంగయ్య పిలుపునిచ్చారు. అదేవిధంగా భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ముగింపు సభ సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మూడు బస్సు జాతలు బయలుదేరాయని, రంగారెడ్డి జిల్లాకు ఈనెల 17వ తేదీన శంకర్పల్లి మండలంలోకి బస్సు జాత ప్రవేశిస్తుందని, 18వ తేదీ చేవెళ్ల మొయినాబాద్ మండలాలకు చేరుకుంటుందని పార్టీ శ్రేణులకు సూచించారు. త్యాగాల, పోరాటాల చరిత్రను కార్యకర్తలు నడుము బిగించి గడపగడపకు ప్రచారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏం ప్రబులింగం, జిల్లా కార్యవర్గ సభ్యుడు వడ్ల సత్యనారాయణ, చేవెళ్ల, శంకర్పల్లి, మొయినాబాద్, షాబాద్ మండలాల కార్యదర్శులు, ఎం సత్తిరెడ్డి, సుధీర్, కే శ్రీనివాస్, పి శ్రీశైలం, ఇన్సాబు జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బుల్, బికేయంయు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య, ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, జిల్లా కౌన్సిల్ సభ్యుడు సుధాకర్ గౌడ్, ప్రజా సంఘాల నాయకులు కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

# లౌకికవాద పునాదులపై ఏర్పడిన పార్టీ కాంగ్రెస్

## నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపిద్దాం.. జూబ్లిహిల్స్ ప్రచారంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**హైదరాబాద్, మహా :** కాంగ్రెస్ పార్టీ లౌకికవాద పునాదుల మీద ఏర్పడిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధిలోకి తీసుకురావడం కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందన్నారు. ఈ సమాజం కోసం పని చేస్తున్న ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించడం కోసం క్రైస్తవ ప్రతినిధులు సమావేశం కావడం శుభ పరిణామమని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి, దీవించడం కోసం ఇక్కడకు వచ్చిన పాస్టర్లకు క్రైస్తవ సంఘ ప్రతినిధులకు ధన్యవాదాలు చెప్పారు. పేదరికంలో ఉన్న ప్రతి వ్యక్తి ఉన్నత స్థాయికి ఎదగడం కోసం, వారిని ముందుకు నడిపించడం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు. ఈ దేశంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అజేయంగా నిలవాలని ప్రార్థనలు చేయడంతో పాటు ఆశీస్సులు అందిస్తున్నారని ఆయన చెప్పారు. జూబ్లీ



హిల్స్ ఉపఎన్నికలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను పెద్ద మెజారిటీతో గెలిపించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. నవీన్ యాదవ్ గెలుపు కోసం మీ ప్రార్థనా మందిరాలలో ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి నాయకత్వంలోని ఈ క్యాబినెట్ మొత్తం కట్టుబడి ఉందన్నారు. తెలంగాణ సమాజ హితం కోసం ప్రజా ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందన్నారు. ఈ సమాజానికి సంబంధించి ఎటువంటి సమస్య వచ్చినా పరిష్కరించేందుకు ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. మొత్తం సమాజం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఈ ప్రజా ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత, అరచేతుల్లో పెట్టి రక్షించుకోవాల్సిన కర్తవ్యం మీ అందరి పైన ఉందన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవును గెలిపించి ఈ ప్రభుత్వాన్ని దీవించి ముందుకు నడిపించాల్సిన బాధ్యత మీ పైనే ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.



# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ఆలేరు, మహా:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు బాణసంచా కాల్చి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు... ఈ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎగ్గిడి యాదగిరి,కట్టెగొమ్ముల సాగర్ రెడ్డి, సముద్రాల సత్యం, బాల్దె రాములు, పిక్క శ్రీనివాస్, కుర్ల నర్సింహులు శ్రీను,ఎగ్గిడి శ్రీశైలం,సిద్దులు, చింతకింది మురళి, లోకేష్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు..

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేత



## ఎమ్మెల్యే బేబీ నాయన..

**విజయనగరం జిల్లా.మహా:** బొబ్బిలి పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం నాడు ఎమ్మెల్యే బేబీ నాయన 14 మందికి సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ, వైద్యానికి ఆర్థికస్తోమత లేని బాధితులు సాయం కోసం అర్థించగా, స్థానిక ఎమ్మెల్యే బేబీ నాయన ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ10,50,000/లను మంజూరు చేయించారు. 18 నెలల కూటమి ప్రభుత్వం కాలంలో బొబ్బిలి నియోజకవర్గంలో రూ2 కోట్లు పైన సీఎం సహాయనిధి ద్వారా సహాయం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబీ నాయన మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా కష్టంలో ఉన్న ప్రతిఒక్కరినీ కూటమి ప్రభుత్వం అందుకుంటుందని అన్నారు.. ప్రజలకు ఆరోగ్యం దేశ అభివృద్ధికి మూలమని, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి సాయం ఆశాజ్యోతి కావాలని ఆకాక్షించారు. ప్రతి ఒక్కరికి ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మళ్లీ ఐదేళ్లు కాంగ్రెస్సే..

## త్వరలోనే 4 వేల పెన్షన్, మహిళలకు 2,500 సీఎం ప్రారంభిస్తారు

### నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే జూబ్లీహిల్స్ అభివృద్ధికి నాదీ బాధ్యత.. కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**హైదరాబాద్, మహా:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించాలని ఓటర్లకు కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా జగ్గారెడ్డి ప్రచారం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి, ఎన్నికల హామీలపై జగ్గారెడ్డి స్పందించారు. కీలక వ్యాఖ్యలు చేశారు. వృద్ధులకు 4వేల పెన్షన్, మహిళలకు 2వేల 500 రూపాయల సాయం పథకాల అమలుపై జగ్గారెడ్డి స్పందించారు. త్వరలోనే ఈ పథకాలు అమలవుతాయని చెప్పారు. వీటి అమలుకు సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన చేస్తున్నారని ఆయన తెలిపారు. వీటి అమలుకు త్వరలోనే ముహూర్తం ఖరారు కానుందన్నారు. 'వృద్ధులకు 4వేల పెన్షన్, మహిళలకు రూ.2,500 సాయం గురించి సోషల్ మీడియాలో అడుగుతున్నారు. ఈ హామీల హామీలుకు సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన చేస్తున్నారు. 4వేల పెన్షన్ ఇచ్చేందుకు త్వరలో ఒక ముహూర్తం చేస్తారు. కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాల అమలుకు బడ్జెట్ సమకూర్చుకునే కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారు అనే దాంట్లో ఎలాంటి అనుమానం లేదు. 4వేల పెన్షన్, మహిళలకు 2వేల 500 సాయం కానివ్వండి.. వీటిని త్వరలో అమలు చేస్తారు. ఒక్కో




హామీని అమలు చేసుకుంటూ వస్తున్నాం. ఏదీ చెయ్యలేదు అని అనడానికి లేదు. అన్నీ చేసుకుంటూ వస్తున్నాం. బడ్జెట్ గురించి అందరికీ తెలుసు. పైసలు ఉన్నాయా లేవా అన్నది ప్రజలకు తెలుసు. రెండేళ్లు అయిపోయాయి. ఇంకా మూడేళ్ల సమయం ఉంది. మిగిలిన పథకాలు అమలు చేసేందుకు సీఎం రేవంత్ ప్రయత్నం చేస్తున్నారు. కొంత ఓపిక పట్టండి. అవి కూడా అమలవుతాయి' అని జగ్గారెడ్డి అన్నారు. అధికారంలో ఉంది కాబట్టి జూబ్లీహిల్స్ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. 'సీఎం ద్వారా జూబ్లీహిల్స్ పనులను నవీన్ యాదవ్ చేయించగలరు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఇక్కడే పుట్టి పెరిగాడు. శక్తి, యుక్తి కలిగిన నాయకుడు. ఉపఎన్నికలో కాంగ్రెస్‌ను జూబ్లీహిల్స్ ప్రజలు ఆదరించాలి. వచ్చే ఐదేళ్లు కూడా ప్రజలు కాంగ్రెస్ కే అవకాశం ఇస్తారు. ప్రతిపక్ష నేత గెలిస్తే అభివృద్ధికి అవకాశాలు తక్కువ. ప్రజలు నవీన్ యాదవ్ ను గెలిపిస్తారనే విశ్వాసం మాకుంది. నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే జూబ్లీహిల్స్ అభివృద్ధికి నాదీ బాధ్యత. మంచి అవకాశాన్ని జూబ్లీహిల్స్ ప్రజలు వదులుకోవద్దు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ పెండింగ్ నిధులు ఇప్పించే బాధ్యత కూడా నాదే. రూలింగ్ పార్టీ నేత గెలిస్తే లాభం, అపోజిషన్ పార్టీ నేత గెలిస్తే లాభమేమీ ఉండదు. రూ.4వేల పెన్షన్, మహిళలకు రూ.2500 సాయం ఇచ్చే ఆలోచనలో ముఖ్యమంత్రి రేవంత్ ఉన్నారు. మరో మూడేళ్లు కాంగ్రెస్ అధికారంలో ఉంటుంది. మరో ఐదేళ్లు కూడా కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని ఆశిస్తున్నాం' అని జగ్గారెడ్డి అన్నారు.



# సిఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

## తెలిపిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**యాదాద్రి భువనగిరి, మహా:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శనివారం ఇతర ఎమ్మెల్యేలతో కలిసి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాదులో జరిగిన ఓ ప్రైవేట్ ఫంక్షన్ లో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి ముఖ్యమంత్రికి విషెస్ తెలిపారు..

# ఉప ఎన్నికలో బీఆర్ఎస్ గెలిస్తే బీజేపీకి లాభం

## కాంగ్రెస్ ను గెలిపించాలని ఓటర్లను కోరిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనమనేని

హైదరాబాద్, మహా : జూబ్లిహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ గెలిస్తే బీజేపీకి ఉపయోగమని, బీజేపీ అసలు గెలవద్దనేది తమ లక్ష్యమని, బీజేపీ, బీఆర్ఎస్ రెండింటిని ఓడించి కాంగ్రెస్ ను గెలిపించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు జూబ్లీహిల్స్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్ లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి.నరసింహాలతో కలిసి కూనంనేని మాట్లాడుతూ బబీఆర్ఎస్ కు సొంత వ్యూహం లేదని, బీజేపీతో ఘర్షణ ఎందుకనే వైఖరితో ఆ పార్టీకి అనుకూలంగా ముందుకు వెళుతుందని, అందులో భాగంగానే గతంలో కేసులు ఉన్నాయని ఉద్దేశంతో పలు కీలక ఎన్నికల్లో బీజేపీకి అనుకూల వైఖరిని బీఆర్ఎస్ తీసుకుందన్నారు. ఇప్పుడు కూడా జూబ్లీహిల్స్ ఎన్నికలో బీఆర్ఎస్ అదే వైఖరిని అవలంబిస్తే సైద్ధాంతికంగా బీజేపీకి అవకాశం ఇచ్చినట్లవుతుందని, అందుకే బీజేపీని, దానికి అనుకూలంగా వ్యవహరిస్తున్న బీఆర్ఎస్ ను ఓడించి కాంగ్రెస్ ను గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. ఒక వేళ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు ఉంటే ప్రజా సమస్యలపై తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ విధానాలు నిలకడగా లేవని, అప్పటికప్పుడు అవసరాన్ని బట్టి మార్చుకుంటున్నారని, లౌకిక విధానం, సామ్రాజ్యవాదం, మతపరమైన తదితర అంశాల విషయంలో బీజేపీకి అనుకూలమైన వైఖరిని బీఆర్ఎస్ అవలంభిస్తున్నదన్నారు. శత్రువు శత్రువు మిత్రుడనే సూత్రంతో బీజేపీకి అనుకూలంగా, కాంగ్రెస్ కు వ్యతిరేకంగా బీఆర్ఎస్ వ్యవహరిస్తున్నదని విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్ దోస్తీ ఏమిటో తెలియదు




కానీ అంతర్గతంగా రెండు పార్టీల మధ్య ఏదో స్నేహం ఉన్నట్లు కనబడుతున్నదన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ మిత్రులయ్యారని, పైకి పరస్పరం వ్యతిరేకంగా మాట్లాడుతున్నప్పటికీ లోపల మాత్రం రెండు పార్టీలు ఒకటేనన్నారు.

**కుట్రలపై ఆధారపడి అధికారం నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్న మోదీ**

బీజేపీ అనుసరిస్తున్న సామ్రాజ్యవాద అనుకూల విధానాల వల్ల దేశానికి నష్టం జరుగుతున్నదని, మోదీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను, ఓట్ చోరీని తిప్పికొట్టాలని కూనంనేని పిలుపునిచ్చారు. ఓటర్ల ప్రక్షాళన పేరుతో ప్రజల సార్వత్రిక ఓటింగ్ హక్కుకు భంగం కలిగిస్తున్నదని, బీజేపీకి అనుకూలంగా లేని వారికి ఓటు హక్కును తిరస్కరిస్తున్నారని, ఇలాంటి అనేక అంశాలతో కుట్రలపై ఆధారపడి అధికారం నిలబెట్టుకునేందుకు మోదీ ప్రయత్నిస్తున్నాని దుయ్యబట్టారు.

**మోదీ వైఖరి గర్హనీయం**

పాకిస్థాన్ భారత్ యుద్ధాన్ని తానే ఆపానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పదేపదే చెబుతున్నప్పటికీ ప్రధాని మోదీ దానిని ఖండించకపోవడమే కాకుండా కనీసం స్పందించకపోవడం గర్హనీయమన్నారు. దేశ విధానాలను ప్రభావితం చేస్తున్న ట్రంప్ ప్రకటనలతో తమకు సంబంధం లేదని ఎందుకు చెప్పడం లేదని, అమెరికా విధిస్తున్న టారిఫ్ కు వ్యతిరేకంగా మోడీ ఒక్క మాట కూడా ఎందుకు మాట్లాడడంలేదని ఆయన ప్రశ్నించారు. అమెరికా ట్రంప్ కు వ్యతిరేకంగా మాట్లాడకపోవడం వ్యూహాత్మక ఎత్తుగడ అని బీజేపీ ప్రచారం చేస్తుందని, అసలు ఆ ఎత్తుడగ ఏమిటో వెల్లడించాలని సాంబశివరావు డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ మౌనం వహిస్తూ గతంలో భారత్ ఏర్పాటు చేసుకున్న విదేశాంగ విధానాలను, సాంప్రదాయాలను, పద్ధతులను మంటగలుపుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రష్యా నుంచి చమురు ఉత్పత్తులను కొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నప్పటికీ మోదీ మాట్లాడకపోవడం అన్యాయమఅన్నారు. మరోవైపు అమెరికాలో భారత విద్యార్థుల భవిష్యత్తును ట్రంప్ ఆగమాగం చేస్తున్నారని, అక్రమ వలసల పేరుతో భారతీయులకు బేడీలు వేసి పంపి అవమానించినా మోదీ మాట్లాడడం లేదని విమర్శించారు. న్యూయార్కులో మమ్మాదను ఓడించాలని ట్రంప్ పాటు బిల్ క్లింటన్ లాంటి వారు కూడా ప్రయత్నించినప్పటికీ, జాతి అహంకారానికి, దేశ, ప్రాంతీయ అహంకారానికి వ్యతిరేకంగా మమ్మాద గెలవడం ద్వారా మంచిని గెలిపిస్తారని అక్కడి ప్రజలు రుజువు చేశారన్నారు.

**కమ్యూనిస్టుల ప్రాధాన్యత పెరుగుతున్నది**

ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టుల ప్రాధాన్యత నిత్యం పెరుగుతున్నదని, నేపాల్ లో 11 కమ్యూనిస్టు పార్టీలు ఒకటయ్యాయని, ఇది మంచి సంకేతమని, భారతదేశంలో కూడా అలాంటి పరిస్థితి రావాలని కోరుకుంటున్నామని కూనంనేని అన్నారు. శ్రీలంకలో కూడా ప్రజలు వామపక్షాల వైపు ఉన్నారని, ప్రపంచవ్యాప్తంగా వామపక్ష కమ్యూనిస్టు జండాలు ఎగురుతున్నాయన్నారు..

**మావోయిస్టులకు విజ్ఞప్తి**

"కొంతమంది మావోయిస్టులు మంచి ఉద్దేశంతో లొంగిపోతున్నారు. ఇది మంచి సమయం. ఇప్పటికీ మావోయిస్టుల పట్ల ప్రజలకు అభిమానం ఉంది. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిర్వహించిన కమ్యూనిస్టు పార్టీ, అనంతరం పునర్ విమర్శ చేసుకుని సాయుధ పోరాటాన్ని విరమించింది. అనంతరం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కమ్యూనిస్టులను అత్యంత భారీ మెజారిటీతో ప్రజలు గెలిపించారు. మావోయిస్టులు కూడా మంచి ఆలోచన చేసి సాయుధ పోరాటాన్ని విరమించాలని విజ్ఞప్తి చేస్తున్నాం, మావోయిస్టుల త్యాగాలు వృధా కావద్దు. అందరం కలుద్దాం. అందరం కలిస్తే దేశానికి మంచి జరుగుతుంది" అని కూనంనేని సాంబశివరావు అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టుల గొంతు నులుముతున్నదని, కొంతమంది లొంగిపోతున్నారన్నారు. 2026 మార్చి నాటికి మావోయిస్టు లేకుండా చేస్తామని కేంద్ర మంత్రి అమిత్ షా ప్రకటించారని, కానీ కమ్యూనిజాన్ని రూపుమాపడం ఆయన తరం కాదని స్పష్టం చేశారు.

# పెరుగుతున్న చలి పడిపోతున్న ఉష్ణోగ్రతలు

## తెలుగు రాష్ట్రాల్లో చలి పంజా విసురుతోంది

### వాతావరణ శాఖ హెచ్చరికలు

**హైదరాబాద్, మహా :** తెలుగు రాష్ట్రాలపై చలి పంజా విసురుతోంది. కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. గురువారం రాత్రి నుంచే రాష్ట్రవ్యాప్తంగా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా, ప్రస్తుతం మరింతగా పడిపోయాయి. ఇకపై ఉష్ణోగ్రతలు మరింత తగ్గే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ద్రోణి ప్రభావంతో పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని కూడా అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత సీజన్‌లో ఆరోగ్యపరంగా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.రాత్రిపూట చలిగాలుల తీవ్రత గణనీయంగా పెరిగింది. చాలాచోట్ల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వర్షాలు తగ్గుముఖం పట్టడంతో చలి మరింతగా పెరుగుతుందని భారత వాతావరణ శాఖ పేర్కొంది. రాబోయే వారం రోజుల్లో వాయవ్య, మధ్య భారత దేశ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2-5 డిగ్రీల సెల్సియస్ తక్కువగా ఉండే అవకాశం ఉంది.

వచ్చే 48 గంటల్లో సెంట్రల్, వెస్ట్ ఇండియాలో 2-3 డిగ్రీలు, ఈస్ట్ ఇండియాలో వచ్చే 3 రోజుల్లో 3-4 డిగ్రీలు ఉష్ణోగ్రతలు పడిపోవచ్చని అంచనా వేయబడింది. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. తెలంగాణలో ఆదిలాబాద్ జిల్లా బేలలో శుక్రవారం అత్యల్పంగా 14.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో చలి తీవ్రత అధికమై



ప్రజలు వణికిపోతున్నారు. రాత్రివేళల్లో బయటకు వెళ్లేందుకు జనాలు జంకుతున్నారు. జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 20 నుంచి 25 డిగ్రీల సెల్సియస్, గరిష్ఠ ఉష్ణోగ్రతలు 29 నుంచి 35 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదవుతున్నాయి. ఈ నెల 9న మరింత తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గుండె మరియు శ్వాస సంబంధ సమస్యలతో బాధపడేవారు రాత్రివేళల్లో బయటకు వెళ్లకుండా జాగ్రత్త పడాలని వాతావరణ శాఖ సూచించింది. రాబోయే రోజుల్లో పలు ప్రాంతాల్లో తక్కువ ఉష్ణోగ్రతలు, పొగమంచు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రయాణాల్లో అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు.

# ఉప ఎన్నిక.. ఉత్కంఠ

WEEKEND ANALYSIS
వీకెండ్ అనాలసిస్

జూబ్లీహిల్స్ లో ఆఖరాట. మంగళవారం ప్రజలు ఓట్లేయనున్నారు. అయితే ఆఖరాటలో నేతలు నోటిని పదునుగా ప్రయోగిస్తున్నారు. ఒకప్పుడు, కేసీఆర్ స్వయంగా బాషను ఆయుధంగా వాడి తన రాజకీయ బలాన్ని పెంచుకున్నాడు. అప్పట్లో ఆయన మాటల్లో జ్వాల, ధిక్కారం, ప్రజా ఆవేశం ఉండేది. ఆ భాష హద్దులు దాటి.. రాజకీయ దుమారం రేపేది. ఉద్యమసమయంలో తెలంగాణ రాష్ట్ర వ్యతిరేకులను దూషించేందుకు ఉపయోగించిన బాషను స్వరాష్ట్రంలోనూ కేసీఆర్ రాజకీయ ప్రత్యర్థులపై ఉపయోగించగా, దీనిని అడ్డుకునేవారే లేరా.. అని ప్రత్యామ్నాయ వర్గం ఎదురుచూస్తున్న తరుణంలో అంతకుమించిన కౌంటర్లతో రేవంత్ ఫుల్ క్రేజ్ సంపాదించుకున్నాడు. రేవంత్ పోరాటపటిమ, తిట్టుకు తిట్టు.. యుద్దానికి యుద్దం పంథానే కాంగ్రెస్ ను మళ్ళీ లేపి నిల్చోబెట్టింది. ఇపుడు ఉప ఎన్నికల వేళ రేవంత్ బాషపై గులాబీనేతలు అభ్యంతరం వ్యక్తం చేయడంపై బిజెపి నేతలు కూడా విస్మయం వ్యక్తం చేస్తున్నారు. నాడు బీజేపీ నేతలు కూడా కేసీఆర్ నోటికి బలైన వారే. యుద్దతంత్రంలో గెలుపు కోసం రాజకీయపార్టీలు అన్ని రకాల టక్కుటమార విద్యలు ప్రదర్శించడం సహజం. హుజారాబాద్ కోసం తెచ్చిన దళితబంధు స్కీం, మునుగోడు కోసం తెచ్చిన నలుగురు ఎమ్మెల్యేల కొనుగోలు హైడ్రామా, వందమంది ఎమ్మెల్యేల మోహరింపు ఇలాంటివి ప్రజల మది నుండి ఇంకా చెరిగిపోలేదు. ఇపుడు జూబ్లీహిల్స్ లో రాజకీయపార్టీలు ప్రజల జ్ఞాపకశక్తికి పరీక్ష పెడుతున్నాయి. రాజకీయాలలో పరిస్థితులే విజయాన్ని, గమ్యాన్ని నిర్దేశిస్తాయి.

**- తాజా రాజకీయ పరిణామాలపై ఎఎన్ఎన్ సీఈవో, జర్నలిస్ట్ కంది రామచంద్రారెడ్డి వీకెండ్ అనాలసిస్**



కంది రామచంద్రారెడ్డి
వీకెండ్ అనాలసిస్

జూబ్లీహిల్స్ బైపోల్ వేదికలపై మాటల తూటాలు ఎగురుతున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి తన పూర్వపు ఫామ్ ప్రదర్శిస్తూ బీఆర్ఎస్ నేతలపై విరుచుకుపడుతుంటే ముఖ్యమంత్రి బాష సరిగా లేదని, తెలంగాణ గౌరవం దెబ్బతింటున్నదంటూ బీఆర్ఎస్ మాజీ మంత్రులు ఒకరితర్వాత ఒకరు మీడియా సమావేశాలు నిర్వహించారు. కేసీఆర్ ఒకప్పుడు కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై మనకు రండ కేంద్ర మంత్రి ఉన్నాడు అంటూ కిషన్ రెడ్డిని ఉద్దేశించి చేసిన తీవ్ర వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపాయి. కేసీఆర్ నోటికి అడ్డొచ్చి బలైనోళ్ళు ఎంతోమంది ఉన్నారు. రాజకీయ వేదికలపై "వక్తృత్వ స్వేచ్ఛ" పేరుతో వ్యక్తిగత స్థాయి విమర్శలు ఎన్నో. అప్పట్లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బండి సంజయ్ ని నువ్వు ట్రాక్టర్ డ్రైవర్ వా? నా ఫార్మ్ హౌజ్ కి రా, ఆరు ముక్కలైతవు నా కొడకా!**" అంటూ దూషించిన వీడియో ఇప్పటికీ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతుంది. రేవంత్ ను కేటీఆర్ చేసిన దూషణలు ప్రజలకు గుర్తున్నాయి. వీరిపై సీఎం రేవంత్ కూడా అదే స్థాయిలో విరుచుకపడ్డ చరిత్ర కూడా ఉంది. సమాజంలో "ప్రజా బాష -రాజకీయ బాష" మధ్య తేడా లేకుండా పోయిందన్న విశ్లేషణ వినిపిస్తోంది. ఇప్పటికే మనం పేపర్ కార్టూన్లం అయిపోయినం. మర్యాద సంస్కారం ఉంటయ్. ఇష్టమొచ్చిన బాషలో మాట్లాడొద్దు అంటూనే కేసీఆర్ చూపిన మాటల పదును అందరికీ గుర్తుంది.

గత ఏడాది జరిగిన లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ జూబ్లిహిల్స్ నియోజకవర్గంలో మంచి ప్రభావాన్ని చూపింది. కాంగ్రెస్ మొదటిస్థానంలో నిలవగా, పోటాపోటీగా బీజేపీ రెండోస్థానంలో నిలిచింది. అలాంటి స్థానంలో బీజేపీ మొదటినుండి ఉద్దేశపూర్వకంగా డౌన్ కావడం, చివరివకు ప్రచారాన్ని కూడా పట్టించుకోకపోవడం రాజకీయవర్గాలనే ఆశ్చర్యపరిచింది. చివర్లో కేంద్రమంత్రి బండి సంజయ్ కొంత హడావుడి చేసినా పార్టీ పరంగా ఏ దశలోనూ సీరియస్ గా తీసుకున్న వాతావరణం కనిపించలేదు.

కిషన్ రెడ్డి, కేటీఆర్ హైదరాబాద్ బ్యాడ్ బ్రదర్స్ అంటూ ముఖ్యమంత్రి రేవంత్ చేసిన వ్యాఖ్యలు ప్రకంపనలు కలిగించాయి. దీనిపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. బ్యాడ్ బ్రదర్స్ వారేనని, తాము తెలంగాణ ప్రజలకు బ్రదర్స్ అని కిషన్ రెడ్డి అంటున్నారు. కిషన్ రెడ్డి,రేవంత్ రెడ్డి పదవుల్లో ఉన్నారు కాబట్టి ఇద్దరు బ్యాడ్ బ్రదర్స్ వారేనంటూ మాజీమంత్రి జగదీష్ రెడ్డి విమర్శిస్తున్నారు. అయితే ముఖ్యమంత్రి అన్నది అక్షర సత్యమని మెట్రో విస్తరణకు అనుమతులు రాకపోవడానికి కిషన్ రెడ్డే కారణమని కాంగ్రెస్ నేతలు భగ్గుమంటున్నారు. ఈసారి ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులంతా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రోడ్ షోలకు ప్రజల నుండి పెద్ద ఎత్తున స్పందన లభించింది. అర్బన్ కావడంతో మునుగోడు, హుజూరాబాద్ స్థాయిలో ప్రచార పటాటోపం కనిపించలేదు. ఈ సీటు గెలిస్తే కాంగ్రెస్ పార్టీకి బోనస్. బీఆర్ఎస్ పార్టీ మరో సీటు కూడా కాంగ్రెస్ ఖాతాలో చేరుతుంది. ఈ గెలుపు గులాబీపార్టీకి అత్యవసరం. ఇక్కడ దెబ్బతింటే కోలుకోవడం కష్టమేనన్న అభిప్రాయం ఉంది. హుజూరాబాద్ ఉప ఎన్నిక కోసం బీఆర్ఎస్ పార్టీ ఇంటికి 10లక్షలు ఇస్తామంటూ దళితబంధు లాంటి పదివేల కోట్ల పథకాన్ని తెచ్చింది. మునుగోడులో ఏకంగా వందమంది ఎమ్మెల్యేలన మోహరించడంతో పాటు బిజెపి తమ సర్కారును కూలగొట్టే ప్రయత్నాలు చేస్తున్నదంటూ రెండునెలల పాటు వరుస ప్రెస్ మీట్లు , నలుగురు ఎమ్మెల్యేలను దాదాపు రెండునెలలు తనతోనే ఉంచుకోవడం వంటి సంచలన పథకాలు కేసీఆర్ అమలుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెండు బైపోల్స్ వచ్చాయి. కంటోన్మెంట్ బైపోల్ ను కాంగ్రెస్ పార్టీ సింపుల్ గా గెలుచుకుంది. ఇపుడు జూబ్లీహిల్స్ లోనూ ప్రత్యేక పథకాలు, బీఆర్ఎస్ చేసినట్లు వందమంది ఎమ్మెల్యేలను మోహరించకుండానే.. భారీ సభలు పెట్టకుండానే ఎలక్షన్ పూర్తిచేసింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల హయాంలో జరిగిన ఎన్నికల పద్దతులకు, వ్యవహారానికి ఇవి అద్దం పడుతున్నాయి. బిజెపి ఓడినా.. గెలిచినా తమకు ఫరక్ లేదన్న ధీమాతో ముందునుండీ ఉంది. మైనారిటీలు అధికంగా ఉన్న నియోజకవర్గంలో 2లక్షలకు పైగా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునే అవకాశముండగా, ఫలితంపై అధికార కాంగ్రెస్ పార్టీలో విశ్వాసం కనబడుతోంది. 14వ తేదీన అసలు ఫలితం తేలిపోతుంది. బీహార్ ఎన్నికల లెక్కలు కూడా అదేరోజు తేలనున్నాయి. బీహార్ ఎన్నికల ఫలితాల ప్రభావం కూడా తెలంగాణ రాజకీయాలపై ఉండనుంది. ఏ ఎన్నిక అయినా సరే.. ఆయా రాజకీయపార్టీల కార్యాచరణపై ఖచ్చితంగా ప్రభావం చూపుతుంది.




> రేవంత్ పోరాటపటిమ, తిట్టుకు తిట్టు.. యుద్దానికి యుద్దం పంథానే కాంగ్రెస్ ను మళ్ళీ లేపి నిల్చోబెట్టింది. ఇపుడు ఉప ఎన్నికల వేళ రేవంత్ బాషపై గులాబీనేతలు అభ్యంతరం వ్యక్తం చేయడంపై బిజెపి నేతలు కూడా విస్మయం వ్యక్తం చేస్తున్నారు. నాడు బీజేపీ నేతలు కూడా కేసీఆర్ నోటికి బలైన వారే.

> జూబ్లీహిల్స్ బైపోల్ వేదికలపై మాటల తూటాలు ఎగురుతున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి తన పూర్వపు ఫామ్ ప్రదర్శిస్తూ బీఆర్ఎస్ నేతలపై విరుచుకుపడుతుంటే ముఖ్యమంత్రి బాష సరిగా లేదని, తెలంగాణ గౌరవం దెబ్బతింటున్నదంటూ బీఆర్ఎస్ మాజీ మంత్రులు ఒకరితర్వాత ఒకరు మీడియా సమావేశాలు నిర్వహించారు.

> కేసీఆర్ ఒకప్పుడు కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై మనకు రండ కేంద్రమంత్రి ఉన్నాడు అంటూ కిషన్ రెడ్డిని ఉద్దేశించి చేసిన తీవ్ర వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపాయి. కేసీఆర్ నోటికి అడ్డొచ్చి బలైనోళ్ళు ఎంతోమంది ఉన్నారు. అప్పట్లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బండి సంజయ్ ని నువ్వు ట్రాక్టర్ డ్రైవర్ వా? నా ఫార్మ్ హౌజ్ కి రా, ఆరు ముక్కలైతవు నా కొడకా అంటూ దూషించిన వీడియో ఇప్పటికీ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతుంది.

> గత ఏడాది జరిగిన లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ జూబ్లిహిల్స్ నియోజకవర్గంలో మంచి ప్రభావాన్ని చూపింది. కాంగ్రెస్ మొదటిస్థానంలో నిలవగా, పోటాపోటీగా బీజేపీ రెండోస్థానంలో నిలిచింది. అలాంటి స్థానంలో బీజేపీ మొదటినుండి ఉద్దేశపూర్వకంగా డౌన్ కావడం, చివరివకు ప్రచారాన్ని కూడా పట్టించుకోకపోవడం రాజకీయవర్గాలనే ఆశ్చర్యపరిచింది.

> కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెండు బైపోల్స్ వచ్చాయి. కంటోన్మెంట్ బైపోల్ ను కాంగ్రెస్ పార్టీ సింపుల్ గా గెలుచుకుంది. ఇపుడు జూబ్లీహిల్స్ లోనూ ప్రత్యేక పథకాలు, బీఆర్ఎస్ చేసినట్లు వందమంది ఎమ్మెల్యేలను మోహరించకుండానే.. భారీ సభలు పెట్టకుండానే ఎలక్షన్ పూర్తిచేసింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల హయాంలో జరిగిన ఎన్నికల పద్దతులకు, వ్యవహారానికి ఇవి అద్దం పడుతున్నాయి.

> మైనారిటీలు అధికంగా ఉన్న నియోజకవర్గంలో 2లక్షలకు పైగా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునే అవకాశముండగా, ఫలితంపై అధికార కాంగ్రెస్ పార్టీలో విశ్వాసం కనబడుతోంది.14వ తేదీన అసలు ఫలితం తేలిపోతుంది. బీహార్ ఎన్నికల లెక్కలు కూడా అదేరోజు తేలనున్నాయి. బీహార్ ఎన్నికల ఫలితాల ప్రభావం కూడా తెలంగాణ రాజకీయాలపై ఉండనుంది.

**రచనలకు ఆహ్వానం**

ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.

మీ రచనలు పంపాల్సిన **చిరునామా:**
mahaapatrika@gmail.com
whatsapp-
**74369 39999**

## అధికారిక ఉత్సవంగా కోటి దీపోత్సవం

### జాతీయ గుర్తింపు ఇవ్వాలని ప్రధానికి లేఖ రాస్తా

**వచ్చే సంవత్సరం నుంచి అధికారిక ఉత్సవంగా నిర్వహిస్తాం: సీఎం రేవంత్ రెడ్డి**
**ఎన్టీవీ టీవీ ఆధ్వర్యంలో 'కోటి దీపోత్సవం' వేడుకలు**
**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సతీ సమేతంగా హాజరు**

**హైదరాబాద్, మహా:** కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని వచ్చే సంవత్సరం నుంచి అధికారిక ఉత్సవంగా నిర్వహిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ వేడుకకు జాతీయ స్థాయిలో గుర్తింపు రావలసిన అవసరం ఉందని, కోటి దీపోత్సవ కార్యక్రమానికి జాతీయ స్థాయి గుర్తింపును ఇవ్వాలని కోరుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాస్తానని తెలిపారు. పుట్టిన రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సతీసమేతంగా భక్తి టీవీ చానెల్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్న కోటి దీపోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వేద పండితులచే పూర్ణ కుంభ స్వాగతం పలికారు. అక్కడ వేద మంత్రోచ్చారణల మధ్య వైభవోపేతంగా జరిగిన వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి కల్యాణోత్సవాన్ని తిలకించారు. కోటి లింగేశ్వర స్వామి వారికి శత అష్టోత్తర పంచ మహా హారతులను ఇచ్చారు. స్వర్ణ మహా లక్ష్మి మాతకి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అశేషంగా హాజరైన భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. గడిచిన 14 సంవత్సరాలుగా ఈ కోటి దీపోత్సవం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు తుమ్మల నరేంద్ర చౌదరి దంపతులను, రచన టెలివిజన్ యాజమాన్యం, సిబ్బందికి అభినందనలు తెలిపారు. మొదట హైదరాబాద్‌లో ప్రారంభమైన ఈ కార్యక్రమం దేశ సరిహద్దులు దాటి ప్రపంచ దేశాల్లో ఉన్న భక్త కోటికి హరహర మహాదేవుడి నామస్మరణ వినిపిస్తున్నారని, ఇంతటి అద్భుత కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నందుకు నిర్వాహకులకు తెలంగాణ ప్రభుత్వం



తరపున అభినందనలు తెలియజేశారు. జన్మదినం రోజున భక్తుల సమక్షంలో గడుపుకోవడం తనకు జీవిత కాలం గుర్తుండిపోయే మధుర జ్ఞాపకంగా మిగులుతుందని చెబుతూ, ముఖ్యమంత్రి భక్తకోటికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆధ్యాత్మక కార్యక్రమాల ద్వారా దేశంలోనే అత్యధికంగా వీక్షించే భక్తి చానెల్‌గా కోట్లాది మంది భక్తుల మన్ననలు పొందడం అభినందనీయమని అన్నారు. ఎన్ని సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నప్పటికీ భక్తితో ఈ కార్యక్రమంలో పాల్గొంటే గొప్ప ఆధ్యాత్మిక శక్తిని అందిస్తుందని, ఆ శక్తితో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించడం, దేశంలోనే ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో కోట్లాది మంది భక్తులు తనకు శక్తిని ఇవ్వాలని కోరారు. వేలాదిగా హాజరైన భక్తుల సమక్షంలో స్వామి అమ్మవారి వాహన సేవను తిలకించారు. రేవంత్ రెడ్డి దంపతులు వైశ్య కుల గురువులు హల్దీపురం పీఠాధిపతి పూజ్యశ్రీ వామనాశ్రమ మహాస్వామీజీ వారి ఆశీర్వచనం తీసుకున్నారు. కాజీపేట శ్వేతార్క మహాగణపతి అనుగ్రహం తీసుకున్నారు. కార్తీక దీపారాధన చేశారు. అనంతరం సప్త హారతిని వీక్షించారు.







# తాంసి పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ తనిఖీలు

**ఆదిలాబాద్ మహా :** పోలీసు గౌరవ ప్రతిష్టలు పెంచే విధంగా సిబ్బంది విధుల నిర్వహణ చేపట్టాలని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం తాంసి పోలీస్ స్టేషన్ ను ఆయన సందర్శించి రికార్డులు పరిశీలించారు. పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించి పరిశుభ్రతపై ఎస్పీ స్టేషన్ సిబ్బందిని ప్రశంసించారు.పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా సిబ్బందిని కేటాయించి, పోలీసు గౌరవ ప్రతిష్టలు పెంచే విధంగా విధుల నిర్వహణ చేపట్టాలన్నారు. సమాజంలో నేరస్తుల పట్ల కఠినంగా వ్యవహరిస్తూ ఉండాలని, అమాయకులను, బాధితులను మోసం చేసే మోసగాళ్ల పై చట్టపరంగా చర్యలను తీసుకోవాలని సూచించారు.పోలీసు గౌరవానికి భంగం కలిగించే వారిని, విధులకు ఆటంకపరచిన వారిని ఉపేక్షించరాదని తెలియజేశారు. మండలంలో ప్రతి ఒక్క గ్రామానికి విపిఓ ని కేటాయించి వీలైనంత సార్లు సందర్శిస్తూ సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకుని ఆ సాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వాహన ప్రమాదాలు జరగకుండా రోడ్డుపై సాయంత్రం సమయాలలో విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ డ్రంక్ అండ్




డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా పర్యవేక్షించాలన్నారు. మండలంలో ఎలాంటి గంజాయి, గుడుంబా, మాదకద్రవ్యాలు సేవించడం, రవాణా, పండించడం, వ్యాపారం లాంటివి జరగకుండా నిఘా ఏర్పాటు చేయాలన్నారు. అసాంఘిక కార్యకలాపాల నిర్వహించే నేరస్తులపై కేసులు నమోదు చేస్తూ ఉండాలని తెలిపారు. మండలంలో నేరాల నివారణకు ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండాలని సైబర్ క్రైమ్, మహిళల పట్ల జరుగు నేరాలు, బాలికల పట్ల జరుగు నేరాలపై, బాల్య వివాహాలు జరగకుండా చైతన్య పరచాలని సూచించారు. యువతకు భవిష్యత్తు పై , వారి బాధ్యతలను తెలిసే విధంగా చైతన్య పరచాలన్నారు. గ్రామంలో సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తూ, గ్రామస్తులకు సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యత పై తెలియజేయాలన్నారు. రికార్డులను పరిశీలించి ఎలాంటి పెండెన్సీ లేకుండా చూడాలన్నారు, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న కేసులను దర్యాప్తు పూర్తి చేసి కోర్టు నందు చార్జి షీటు దాఖలు చేయాలని తెలియజేశారు. రిసెప్షన్, బ్లూ కోర్ట్ ,డయల్ హండ్రెడ్, సిడిఓ, వర్టికల్స్ నిర్వహించే సిబ్బంది విధులను ప్రతివారం క్రమం తప్పకుండా పర్యవేక్షించాలన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో సిబ్బంది సమక్షంలో అధికారులందరూ మొక్కలు నాటి పచ్చదనం పై దృష్టి సారించాలన్నారు. ప్రతి ఒక్క సిబ్బంది కి కేటాయించిన పోలీసు ఆర్టికల్స్ , సామాగ్రిని పరిశీలించి సర్వీసును సక్రమంగా నిర్వహించాలని ఎలాంటి రిమార్కులు లేకుండా ఉండాలని తెలిపారు. ప్రతి శనివారం పోలీస్ పరేడ్ నిర్వహిస్తూ ఉండాలని, పరేడ్ వల్ల శారీరక మానసిక దృఢత్వం లభిస్తాయి అని, పోలీసు గౌరవం పరేడ్ వల్ల లభిస్తుందని తెలిపారు. లాఠీ పరేడ్ నిర్వహించి, అత్యవసర పరిస్థితులలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తినప్పుడు సిబ్బంది తీసుకోవాల్సిన చర్యలపై శిక్షణను పరిశీలించారు. విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి నగదు రివార్డులు, ప్రశంసాపత్రాలను అందజేసి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి రూరల్ సీఐ కె ఫణిందర్ తాంసి ఎస్ఐ ఎస్ జీవన్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్‌లో కమీషనర్ సాక్షిగా

# ఇల్లీగల్ లే అవుట్...!

## తెల్లకాగితానికి నల్లగీతలు

- 170 ప్లాట్ లతో లే అవుట్ ...!
- టకాటక్ పర్మిషన్ లు..
- చకచకా నిర్మాణాలు...
- నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలకు పర్మిషన్ లు
- లక్షలలో వసూళ్ళు..

**గండిపేట,మహా:** తెల్లకాగితానికి నల్లగీతలు గీసెశారు....... లే అవుట్ తయారు చేసేశారు... ఇంకేముంది మార్కెట్ లో పెట్టారు...కోట్లు కొల్లగొడుతున్నారు. స్వంతింటి కళ కోసం నిరీక్షణ చేస్తున్న వారికి గాళం వేశారు. ప్లాట్ లను హాట్ కేకుల్లా అమ్మేస్తున్నారు. అసలు కాసింత స్థలం దొరుకుతే చాలు ఇళ్ళు కట్టేసుకుందాం అనుకునే ప్రజల వీక్నెస్ రియాల్టర్ లకు వరంగా మారింది. అసలు అధికారిక లే అవుటేనా...కాదా...ఇల్లీగల్ లే అవుటా అన్న కనీస అవగాహన కూడా లేకుండా కోట్లు పెట్టి ప్రజలు ప్లాట్లు కొనుగోలు చేస్తుండటంతో అక్రమ వెంచర్లకు రెక్కలొస్తున్నాయి. రాత్రికి రాత్రే ప్లాట్లు చేసి చడీ చప్పుడు కాకుండా అమ్మేస్తున్నారు. అందుకు స్థానిక అధికారుల అండదండలు కూడా పుష్కలంగా అందించటం చర్చనీయాంశంగా మారింది. బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలో సికిందర్



గూడ విలేజ్ సర్వే నెంబర్స్ 1/పార్ట్, 2,3, 17,18 లో పదెకరాల అక్రమ లే అవుట్ చేసి గజం సుమారు లకారం చొప్పున అమ్మేస్తున్నా అధికారులు చోద్యం చూడటమె కాకుండా లోపాయికారిగా అక్రమార్కులకు అందించాల్సిన సహయసహకారాలకు ఏ లోటు రానివ్వటం లేదు. ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన ఆదాయానికి గండి కొడుతూ అక్రమ లే అవుట్ తో ప్రజలను మోసం చేస్తున్నా బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ అధికారులు తలా పాపం తిలా పిడికెడు పంచుకుంటూ కాసుల కక్కుర్తిలో జోగుతున్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సికిందర్ గూడ పైన పేర్కొన్న సర్వేనెంబర్ లలో సుమారు పదెకరాల వ్యవసాయ భూమిని నాలుగు నెలల కిందట అంటే మే నెలలో రెసిడెన్షియల్ కిందకు నాలా కన్వర్షన్ చేయించుకున్నారు. ఇంకేముంది నాలా కన్వర్షన్ చూపిస్తూ ఆ పదెకరాలను చదును చేశారు. తమకు నచ్చిన రీతిలో రోడ్లకు మార్కింగ్ చేశారు. 150 గజాల చొప్పునా ప్లాట్లకు రాళ్ళు పాతారు. ఇంకేముంది తెల్లకాగితం పై నల్ల గీతలు గీసి 170 ప్లాట్ లతో లే అవుట్ రెడీ చేశారు. ఇక మార్కెట్ లో అమ్మకానికి పెట్టారు. ఇందులో ప్లాట్లు కొన్న వారికి బండ్లగూడ జాగీరు కార్పోరేషన్ అధికారులు ఎల్ ఆర్ ఎస్ కటాఫ్ డేట్ లో మాయ చేసేసి నిర్మాణ అనుమతులకు పర్మిషన్ లు ఇచ్చేశారు.ఇంకేముంది చకచకా నిర్మాణాలు జరుగుతున్నాయి. ఇల్లీగల్ లే అవుట్ వేసి పదెకరాలలో ప్లాట్ ల కొనుగోలు దారుల అవసరాలకు పార్కు స్థలాలు, ఇతరాత్ర అవసరాలకు ఒపెన్ ప్లేస్ లు వదలకుండా మొత్తంగా అమ్మేస్తున్నా.... అధికారులు మాత్రం ఈ అక్రమ లే అవుట్ పై చర్యలు తీసుకోవటం మానేసి ప్లాట్లకు నిర్మాణ అనుమతులివ్వటం ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టటం కాదా...! పదెకరాల వెంచర్ హెచ్ఎండిఏ పర్మిషన్ తీసుకుని చేయాలంటే స్థానిక పరిస్థితులను బట్టి 60:40 లేదా 50:50 రేషియోలో వెంచర్ డెవలప్ చేయాలి. కాని ఇక్కడ అవేవి పాటించకుండా పదెకరాల ఇల్లీగల్ వెంచర్ వేసి ప్లాట్లు అమ్మేస్తుంటే...తెలియక ప్లాట్లు కొనుగోలు చేస్తున్న ప్రజలను అవెర్ నెస్ చేయటం అధికారుల బాధ్యత కాదా...మరి అలాంటి అక్రమ వెంచర్ పై చర్యలు తీసుకోవాల్సిన మున్సిపల్ అధికారుల మౌనానికి అర్థం ఏంటి అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కోట్ల రూపాయల డీల్ కుదుర్చుకుని అక్రమ వెంచర్ కు అండదండలందిస్తున్నారనే ఆరోపణలు ప్రజల నుండి వస్తున్నా అధికారులలో మాత్రం డోంట్ కేర్ మెం ఏం అనుకుంటే అదే చేస్తాం అన్న తెంపరితనం కనిపిస్తుంది. కమీషనర్ టౌన్ ప్లానింగ్ అధికారులు కలిసే ఆక్రమ వెంచర్ డ్రామ రక్తి కొట్టిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

# బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత

**ఆదిలాబాద్, మహా:** బాల్య వివాహాలను నియంత్రించడానికి ప్రతి ఒక్కరు బాధ్యతగా మెలగాలని డీసీపీవో రాజేంద్రప్రసాద్, డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ యశోదలు అన్నారు. జిల్లా మహిళా, శిశు సంక్షేమ, దివ్యాంగులవయోవృద్ధుల సంక్షేమ శాఖ, బేటీ బచావో బేటీ పదావో, ష్యూర్ఎన్జీవో ఆధ్వర్యంలో బాల్య వివాహ అవగాహన సదస్సుకార్యక్రమాన్ని రూరల్ మండలం అనుకుంట గ్రామంలోని మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బాల్య వివాహం చట్టం, బాల్య వివాహం వల్ల కలిగే నష్టాలు, అత్యవసర టోల్ ఫ్రీ నంబర్ల గురించి అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో 1098, 181, 100 నంబర్లకు తక్షణ సమాచారం అందించాలన్నారు. బాల్యవివాహ నిషేధ చట్టం అమలులో ఉందని, బాల్యవివాహం నిర్వహించినా లేదా సహకరించినా రూ. లక్ష వరకు జరిమానా,




2 సంవత్సరాల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు. అనంతరం ష్యూర్ ఎన్జీవో ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించి స్కూల్ గోడలపై అతికించారు. అలాగే విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సఖి కేంద్రం ఆడ్మినిస్ట్రేటర్ లావణ్య, కేస్ వర్కర్ నాగమణి, ష్యూర్ ఎన్జీవో జిల్లా కోఆర్డినేటర్ కె.వినోద్, సిబ్బంది, ప్రిన్సిపల్ మమత ఆధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉన్నారు.



## మొరం ట్రాక్టర్ల పట్టివేత

**బోథ్, మహా:** ఆదిలాబాద్ జిల్లా సోనాల మండలంలో ఒక వెంచర్ కు అక్రమంగా తరలిస్తున్న నాలుగు మొరం ట్రాక్టర్ లను బోథ్ పోలీస్ లు పట్టుకొని స్టేషన్ కు తీసుకెళ్లారు. ట్రాక్టర్ లకు సంబంధించిన ఓనర్ లు, డ్రైవర్ లతోపాటు పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ పై కూడా పోలీస్ లు కేసు నమోదు చేశారు. ఎవరైనా అక్రమంగా మొరం తవ్వకాలు చేపడితే చట్టపరమైన చర్యలు ఉంటాయని బోథ్ ఎస్ ఐ తెలిపారు.

# ఏఎన్ఎన్ ఎఫెక్ట్

**ఆదిలాబాద్, మహా:** ఏ ఎన్ ఎన్ కథనానికి స్పందన లభించింది. బేల మండలంలోని గణేష్ పూర్ గ్రామంలోని ఖడ్కి గిరిజన ప్రాథమిక పాఠశాల ప్రభుత్వ ఉపాధ్యాయుని స్థానంలో ప్రైవేట్ వ్యక్తి విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న అంశంపై ఏ ఎన్ ఎన్ ప్రత్యేక కథనాన్ని ప్రసారం చేసింది. ఉపాధ్యాయుడు రాథోడ్ రామారావ్ హాజరు పట్టికలో సంతకం పెట్టి వెళ్లిపోతున్నట్టుగా గ్రామస్తులు చెబుతున్నారు.వార్తా కథనానికి స్పందించిన ఐటీడీఏ అధికారులు డీప్యూటీ డైరక్టర్ జాదవ్ అంబాజీ ఆధ్వర్యంలో శనివారం గిరిజన ప్రాథమిక పాఠశాలను సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు.విద్యార్థులతో పాటు గ్రామస్తులతో మాట్లాడి సదరు ఉపాధ్యాయుడు రాథోడ్ రామారావ్ గురించి అడిగి తెలుసుకున్నారు.ఐటీడీఏ పిఓ ఆదేశాల



మేరకు ఉపాధ్యాయుని పై విచారణ చేపడుతున్నామని అధికారి తెలిపారు.ఎంక్వయిరీ నివేదికను ఐటిడిఏ పిఓకు అందజేసిన అనంతరం ఉపాధ్యాయుని పై తదుపరి చర్యలుంటాయని తెలియజేశారు.




## ప్రభుత్వ భూములు స్వాహా

**సిర్పూర్, మహా :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని గోయగాం గ్రామంలో కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములు అక్రమార్కులు కబ్జా చేసేస్తున్నారు. అయినప్పటికీ సంబంధిత రెవెన్యూ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అనుమతులు లేకుండా రెండు ఎకరాల ప్రభుత్వ భూమిపై దాబా హోటల్ నిర్మాణం జరిగి రెండేళ్లు గడిచినా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదు.సర్వే నంబర్ 62, 107ల్లో ఉన్న బీడీపీపీ ప్రభుత్వ భూమిలో షేక్ నూర్, షేక్ జమీర్ కుటుంబం పాతకాలం నుంచి సాగు చేస్తున్నారు. 2023లో ఆర్టీఏ చెక్‌పోస్ట్ కోసం రెవెన్యూ అధికారులు రెండు ఎకరాలు స్వాధీనం చేసుకొని, బదులుగా పట్టా ఇస్తామని హామీ ఇచ్చారు. అయితే చెక్‌పోస్ట్ ఎత్తివేత తర్వాత భూమి తిరిగి ఇవ్వాలంటూ రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.నేషనల్ హైవేకు ఆనుకుని ఉన్న ఈ భూముల విలువ ఎకరాకు 50 నుండి 60 లక్షల వరకు ఉండటంతో భూకబ్జాలు పెరుగుతున్నాయని గ్రామస్థులు తెలిపారు. రెవెన్యూ, పంచాయతీ అధికారులు అక్రమార్కులతో కుమ్మక్కై య్యారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వెంటనే విచారణ జరిపి భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ స్థానికులు చేస్తున్నారు.

# ఆర్.సి.ని అమలు చేసి, బకాయిలను చెల్లించాలి

### సీఎంఓఏఐ సంఘం స్థానిక ఇన్చార్జి జీఎం మల్లయ్యకు వినతి

**మందమర్రి, మహా :** పి.ఆర్.సి.ని అమలు చేసి, బకాయిలను చెల్లించాలని కోరుతూ సీఎంఓఏఐ సంఘం మందమర్రి ఇన్చార్జి జీఎం మల్లయ్యకు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మందమర్రి ఏరియా అధికారుల సంఘం (సీ.ఎం.ఓ.ఏ.ఐ) అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ చాలాకాలంగా పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని మార్చి 8, 17, జూన్ 16 నాడు అన్ని జిఎం కార్యాలయాలలో సింగరేణి వ్యాప్తంగా వినతి పత్రాలు అందజేసినట్లు తెలిపారు. న్యాయస్థానం ఆదేశాల ప్రకారం 2007 నుండి 2014 వరకు పెండింగ్ లో ఉన్న పీఆర్పీ బకాయిలతో పాటు 202223. 202324 సంవత్సరాల పిఆర్పిని సకాలంలో చెల్లించాలని ఆయన కోరారు. అంతేకాకుండా 40000 వేల మంది ఎన్.సి.డబ్ల్యూ.ఏ. ఉద్యోగులతో సమానంగా 2300 మంది అధికారులకు ఉచిత విద్యుత్ ఐ.ఐ.టి/ఐ.ఐ.ఎం. ఫీజు రియంబర్స్మెంట్ వంటి ప్రయోజనాలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యనిర్వాహక



పదోన్నతులను, బదిలీలను నియంత్రించే పారదర్శక విధానాన్ని అమలు చేయాలని ఆయన వెల్లడించారు. తమ సంఘం ఆందోళనలో భాగంగా ఈనెల 24 నాడు రిలే నిరాహార దీక్ష , డిసెంబర్ 1 నాటినుండి వర్క్ టు రూల్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా సి.ఎం.ఓ.ఏ.ఐ. కార్యదర్శి బసవరాజు, వైస్ ప్రెసిడెంట్ వర్ధన్, జాయింట్ సెక్రెటరీ రవి, నరేష్ ,ట్రెజరర్ సరిత ,జాయింట్ ట్రెజరర్ సంతోష్ తో పాటు ఏరియా అధికారులు రాంబాబు, శంకరయ్య, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# పుట్టినరోజు వేడుకలు

**రాజేంద్రనగర్ మహా ;** మైలార్దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ధనుంజయ్ ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కటింగ్ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ్ గౌడ్, సరికొండ వెంకటేష్, శ్రీధర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మసున వెంకటేష్, గట్టయ్య, బొల్లా వెంకటేష్ , ఓం ప్రకాష్, కొండల్ , యాదగిరి, లక్ష్మారెడ్డి, సుధాకర్ ,అనిల్ ,కృష్ణ, సాయి రెడ్డి, పూల వెంకటేష్, ఉదయ్, ఎల్లప్ప, జగదీష్ ,స్వామి గౌడ్ ,బండారి యాదగిరి ,నరసింహ యాదవ్, రవీందర్ ముదిరాజ్ ,రాజిరెడ్డి, శ్రీశైలం, మతిన్, హర్షద్, శరణమ్మ, వజ్రమ్మ, శాంత ,పుష్పమ్మ ,సుగుణ ,గంగ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ఆదిలాబాద్, మహా:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను బేల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఫైజుల్లా ఖాన్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి కేక్ కట్ చేసి సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రేవంత్ రెడ్డి అన్ని వర్గాలకు సముచిత న్యాయం కలిపించాలనే ఉద్దేశ్యంతో ప్రజా ప్రభుత్వంను ఏర్పాటు చేసి విజయవంతంగా నడిపిస్తున్నారని అన్నారు.రైతులకు,నిరుపేద వర్గాల ప్రజలకు, మహిళలకు అందరికి సంక్షేమ అభివృద్ధి పథకాలు చేరేలా ఆయన ఒక ఆశాకిరణంలా వచ్చారని కొనియాడారు.ఆయన సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని కోరుతూ రాష్ట్రానికి మరో ఇరవై ఏళ్ళు ముఖ్యమంత్రి గా సేవలు చేయాలని




కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సంజయ్ గుండవార్ ,మాజీ జెడ్పిటిసి రాందాస్ నాక్లే ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విలాస్ పటేల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వామన్ వాంకడే,నాయకులు ఘన్ శ్యామ్ గవండే, సుదాం రెడ్డి ,రూప్ రావు వాంఖడే, అడే శంకర్. గేడం మాదవ్, చంద్రకాంత్ మడావి, కన్నె రాజు ,అవినాష్, ఖడ్సే ఘన్ శ్యామ్ ,గోడే రమేష్ పటేల్, భీం రావ్ సార్ ,యువజన నాయకులు అవినాశ్ గోడే ,సాగర్ థాక్రే, శంకర్ భోక్రే, ఓం ప్రకాష్ పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

### పశువైద్యాధికారి డాక్టర్ అహ్మద్

**మొయినాబాద్ మహా:** రైతులందరూ తమ పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ అహ్మద్ తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పశువుల ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని పశువైద్యాధికారి డాక్టర్ అహ్మద్ అన్నారు. శనివారం మొయినాబాద్ మండల పరిధిలోని చిన్న మంగళారం గ్రామంలో 238 పశువులకు టీకాలు వేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ



కార్యక్రమంలో పశువైద్య సహాయక సిబ్బంది ప్రసన్న కుమార్, భీంరావ్, పాడి రైతులు, ఘోరేమియా, తదితరులు పాల్గొన్నారు.




### రంగారెడ్డి జిల్లా సిఐటియు నాల్గవ మహా సభలను

# విజయవంతం చేయాలి

### నార్సింగి మున్సిపల్ కన్వీనర్ మైపాల్ యాదవ్

**గండిపేట,మహా:** ఈనెల 10 మరియు 11 వ తేదీన రాజేంద్రనగర్ లోని కాటేదాన్ లో జరగబోతున్న రంగారెడ్డి జిల్లా సిఐటియు నాల్గవ మహాసభలకు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని గండిపేట మండలం నార్సింగి మున్సిపాలిటీ సిఐటియు కన్వీనర్ మైపాల్ యాదవ్ అన్నారు. శనివారం నార్సింగి మున్సిపాలిటీలోని కార్మికులతో కలిసి సిఐటియు రంగారెడ్డి జిల్లా నాలుగవ మహాసభ వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాల మధ్య నలిగిపోతున్న కార్మికులకు అండగా సిఐటియు ఎల్లవేళలా ఉంటుందన్నారు. అంతేకాకుండా ప్రతి కార్మికునికి కనీస వేతనంగా 26వేల రూపాయలు అందిస్తూ వారిని పర్మినెంట్ చేయాలని కార్మికులందరికీ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడమే కాకుండా క్యాటగిరి వారిగా వేతనాలు అందించాలన్నారు. సిఐటియు అనేక పోరాటాల తో కార్మికుల సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తుంది కనుక పోరాడితే పోయేది లేదు బానిస సంకెళ్లు తప్ప అని అన్నారు. జరగబోయే మహాసభలలో కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని ఈ సందర్భంగా కోరారు.

## శంషాబాద్ విమానాశ్రయం నుంచి పలు విమాన సర్వీసులు రద్దు

### అధికారులతో ప్రయాణికుల వాగ్వాదం

**రాజేంద్రనగర్ మహా ;** శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి ఢిల్లీ, ముంబై, గోవా, శివమొగ్గ, వియత్నం, కౌలాలంపూర్, వెళ్లవలసిన పలు విమానాలు వాతావరణం అనుకూలించక పోవడంతో శనివారం రద్దయ్యాయి. మరికొన్ని విమానాలు ఆలస్యం కావడంతో గంటల తరబడి చలిలో నిరీక్షించామని ఓ మహిళా ప్రయాణికురాలు ఆవేదన వ్యక్తం చేశారు. విమానాల అలస్యంతో ప్రయాణికుల ఇబ్బందులు పట్టించుకోరా కనీసం అకామిడేషన్ కల్పించలేరంటూ ఎయిర్ లైన్స్ ఆదికారులతో వాగ్వాదానికి దిగారు.



# కార్మికుల సమస్యలు యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లిన పరిష్కరించడం లేదు

- సింగరేణి ఉద్యోగులకు సొంతగృహం పథకం అమలు చేయాలి
- మెడికల్ బోర్డును తక్షణమే ఏర్పాటు చేయాలి
- మందమర్రి జిఎం కార్యాలయం ముందర ఏఐటీయూసీ ధర్నా




**మందమర్రి, మహా :** కార్మికుల సమస్యలు యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లిన పరిష్కరించడం లేదని సింగరేణి గుర్తింపు సంఘం మందమర్రి బ్రాంచి కార్యదర్శులు సలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్ లు ఆరోపించారు. శనివారం మందమర్రి ఏరియా జిఎం కార్యాలయం ముందర గుర్తింపు సంఘం (ఏఐటీయూసీ) ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుర్తింపు సంఘానికి, సింగరేణి యాజమాన్యానికి కార్మికుల సమస్యలపై జరుగుతున్న స్ట్రక్చర్ సమావేశాలలో అంగీకారానికి వచ్చిన సమస్యలను పరిష్కరించడంలో యాజమాన్యం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. సింగరేణి ఉద్యోగులకు సొంత గృహ పథకం అమలు చేయాలని వారు అన్నారు. అంతేకాకుండా మెడికల్ బోర్డును తక్షణమే ఏర్పాటు చేసి పాత పద్ధతి ప్రకారం ఇన్వాల్యుడేషన్ నిర్వహించాలని వారన్నారు. మెడికల్ ఫిట్ అయిన డిపెండెంట్ లకు ట్రైనింగ్ నిర్వహించి నియామక పత్రాలు జారీ చేయాలని వారు కోరారు. అలవెన్స్ లపై విధించే పేర్క్స్ ఆదాయ పన్ను ఇన్కమ్ టాక్స్ ని యాజమాన్యమే భరించాలని కోరారు. మారు పేర్లతో ఉద్యోగాలు చేస్తున్న కార్మికుల సమస్యలను సానుకూలంగా పరిష్కరించి విజిలెన్స్ ద్వారా విచారణ జరిపి పెండింగ్లో ఉన్నవారికి ఉద్యోగ అవకాశం కల్పించాలని అన్నారు. డిస్మిస్ కార్మికులకు మరోసారి అవకాశం కల్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని స్పష్టం చేశారు. డిసిప్లినరీ చర్యల సర్కులర్ ను యాజమాన్యం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏరియా పిఎం శ్యాంసుందర్ కు అందజేశారు. సీనియర్ నాయకులు చెప్ప నర్సయ్య, బ్రాంచ్ జెయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్, అసిస్టెంట్ కార్యదర్శి సోమిశెట్టి రాజేశం, తిరుపతి గౌడ్, బానయ్య, టేకుమట్ల తిరుపతి, ఎం వెంకటేశ్వర్లు, ఈ రాజేశ్వరరావు పాల్గొన్నారు.



## మంత్రిని కలిసిన సిర్పూర్ ఎమ్మెల్యే

**సిర్పూర్,మహా :** సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు శనివారం సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులపై మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. జగన్నాథ్‌పూర్ ప్రాజెక్టు పూర్తి చేయడం, పీపీరావు ఇప్రాజెక్టు పునరుద్ధరణ, ఖర్జి పెద్ద చెరువు అభివృద్ధి, అలాగే లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముల నిర్వహణ పనులకు తక్షణ నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే అభ్యర్థించారు.అలాగే తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు డీపీఆర్‌పై కూడా చర్చించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి త్వరలో ఈ పెండింగ్ ప్రాజెక్టులపై సమీక్షా సమావేశం నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ ప్రభాకర్, డీఈలు భద్రయ్య, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి



### చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**మొయినాబాద్ మహా :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సమర్థవంతంగా వినియోగించుకొని మత్స్యకార సంఘాలు మరింత ఆర్థికపురోభివృద్ధి సాధించాలని చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండా విశ్వేశ్వర్రెడ్డి తెలిపారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని చిలుకూరు చెరువు వద్ద మత్స్యకార సంఘానికి జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ ద్వారా చేపలు పట్టడానికి అవసరమయ్యే పడవలను శనివారం కొండా విశ్వేశ్వర్రెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20,30 ఏళ్ల క్రితం మత్స్యకార సంఘాలు లాభాల బాటలో పయనించాయని, ప్రస్తుతం మన రాష్ట్రంలో చేప పిల్లల ఉత్పత్తి లేని కారణంగా ఇతర రాష్ట్రాల నుంచి చేప పిల్లలను తెచ్చి ఇక్కడ పెంచడం ఆర్థికంగా భారమవుతుందని.. అందువల్ల మత్స్యకార సంఘాలు లాభాలు ఎక్కువగా ఆర్థించడం లేదని పేర్కొన్నారు. మన రాష్ట్రంలో చేప పిల్లల ఉత్పత్తికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని సూచించారు. అదే విధంగా మత్స్యకార సంఘాలకు అవసరమ్యే విధంగా ప్రస్తుత చట్టాలను మార్చి మత్స్యకారులను ఆదుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే రత్నం, సీనియర్ నాయకులు గున్నాల గోపాల్ రెడ్డి, ప్రభాకర్రెడ్డి, మత్స్యకార సంఘం నాయకులు శ్రీరాములు ముదిరాజ్, సంఘం నాయకులు ఉన్నారు. తమ సంఘానికి ఉచితంగా పడవలను అందించిన ఎంపీ కొండా విశ్వేశ్వర్రెడ్డికి ఈ సందర్భంగా మత్స్యకార సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

### మాల్ గ్రామంలో విద్యుత్ షాక్ తగిలి

# వ్యక్తి మరణం

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** మాల్ గ్రామంలో విద్యుత్ ఘాత్కానికి గురై వ్యక్తి మృతి చెందిన ఘటన, యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. రంగారెడ్డి జిల్లా, యాచారం మండలంలోని, మాల్ గ్రామ పంచాయతీ పరిధిలో విద్యుత్ ఘాత్కానికి గురై వెంకటేశ్ గౌడ్ అనే వ్యక్తి మృతి చెందాడు. నూతనంగా నిర్మిస్తున్న తన భవనంపై విద్యుత్ తీగలు కిందకు వేలాడుతూ ఉండటంతోనే వెంకటేశ్ విద్యుత్ ఘాత్కానికి గురై మృతి చెందినట్లు స్థానికులు, కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా మృతి చెందాడని, ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# గ్రేటర్ వరంగల్‌లో కల్వకుంట్ల కవిత జనం బాట

## ముంపు ప్రాంతాల్లో పర్యటన..ఎంజీఎం ఆసుపత్రి సందర్శన
## ప్రజా పాలన పై విమర్శనాస్త్రాలు సంధించిన కవిత
## సీఎం వ్యాఖ్యలపై మండిపాటు, జిల్లాల మంత్రులకు విన్నపాలు
## ఏ పార్టీ అయిన ప్రజలకు మెరుగైన పాలన అందించాలి
## టీ.జీ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

**వరంగల్,హన్మకొండ మహా;** తెలంగాణ జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఇటీవల మొంథా తుఫాన్ కారణంగా అతిభారీ వర్షంతో వరంగల్ హన్మకొండ లోని వివిధ ముంపు ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి వరద బాధితులను పరామర్శించారు. వరదలతో దెబ్బతిన్న సమ్మయ్య నగర్‌ను సందర్శించి అధికారుల నిర్లక్ష్యం ముందస్తు సహాయక చర్యల లోపాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. సమ్మయ్య నగర్ సమీప ప్రాంతాలలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి అక్కడ ఆమె ఇళ్ళు మునిగిపోయిన నివాసితులతో మాట్లాడి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రేటర్ వరంగల్ నగరంలో ముఖ్యమంత్రి 15 రోజుల క్రితం పర్యటించి గత ఎన్నికల్లో చేసినట్లు అనేక వాగ్దానాలు చేశారు కానీ అందులో ఒక్కటి కూడా నిలబెట్టుకోలేదని తన మాట ఒక జీవో అంత శక్తివంతమైనదని సీఎం అన్నారు. అయినప్పటికీ సర్వేలు తప్ప బాధితులకు ఇప్పటివరకు ఎటువంటి సహాయం అందలేదని అన్నారు. ప్రజలు ఇళ్లు కోల్పోయిన బాధితులకు కనీసం నష్ట పరిహారం అందించకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఈ పరిస్థితిని మానవ నిర్మిత విపత్తుగా కవిత సంబోధించారు. వరదలకు అధికారుల నిర్లక్ష్యం అసంపూర్ణ పనులే కారణమని ఆరోపించారు. తక్షణ ఉపశమనం, నిర్వాసిత కుటుంబాలకు శాశ్వత గృహ నిర్మాణాలకు జిల్లా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. వరద బాధితులకు సేవా సంఘాలు, ఎన్జీవోలు ఇంత సహాయం చేయగలిగితే, ప్రభుత్వం ఇంకా ఎంత చేయాలని ఆమె ప్రశ్నించారు. అనంతరం ఫాతిమా నగర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడుతూ మొదటగా ముఖ్యమంత్రి ఇటీవల చేసిన వ్యాఖ్యలు, కీలకమైన ప్రజా సమస్యలు అలాగే ప్రభుత్వ తీరును తీవ్రంగా తప్పుబట్టారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి విద్యాసంస్థల యజమానులను బెదిరించడం తగనిదని ఒక ముఖ్యమంత్రి ఉపయోగించాల్సిన భాష ఇదేనా? అని వీధి రౌడీలు కూడా సిగ్గుపడతారని కవిత విమర్శించారు.గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ కళాశాలలు తక్కువగా ఉన్నప్పుడు స్థాపించబడిన ప్రైవేట్ కళాశాలలు విద్యను విస్తరించడంలో కీలక పాత్ర పోషించాయని ఈ సంస్థలు మౌలిక సదుపాయాలను నిర్మించడానికి తెలంగాణ యువతకు విద్యను అందించడానికి భారీగా రుణాలు తీసుకున్నారని వారికి మద్దతు ఇవ్వడానికి బదులు ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి వారిని బెదిరించడాన్ని ఆమె తప్పు పట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయడంలో విఫలమైనందుకే అనేక కళాశాలలు తాత్కాలికంగా మూసివేయబడ్డాయని కవిత గుర్తు చేశారు. ముఖ్యమంత్రి బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు కానీ తన మాటను నిలబెట్టుకోలేదని అదే బెదిరింపులకు బదులుగా, ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు విద్యా సంస్థలకు మద్దతుగా నిలడం పై దృష్టి సారించాలని ఆమె హితవు పలికారు. సమస్యలు ఉన్న చోట తెలంగాణ జాగృతి ప్రజలకు అండగా నిలుస్తుందని తెలిపారు. తెలంగాణ పౌరులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న నిజమైన సమస్యలను పరిష్కరించడం పై సీఎం ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆమె కోరారు.




### ఎంజీఎం ఆసుపత్రి సందర్శన

జనం బాట పర్యటనలో భాగంగా, కవిత వరంగల్ లోని ఎంజీఎం ఆసుపత్రిని సందర్శించి, రోగులతో నేరుగా సంభాషించి, వైద్య సేవల గురించి అడిగి తెలుసుకుంటూ, ఆసుపత్రి సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించింది. ఎంజీఎం లోని వాస్తవ పరిస్థితులను మనం చూశామని తెలంగాణ ఏర్పడిన తర్వాత, గత ప్రభుత్వం పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఎంజీఎం ఆసుపత్రి సరిపోదని నిర్ణయించి పాత వరంగల్ సెంట్రల్ జైలు స్థలంలో 20 అంతస్తుల కొత్త సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించాలని నిర్ణయించారు. కానీ ఇప్పుడు ఆ ప్రాజెక్ట్ నిలిచిపోయిందని పెరుగుతున్న రోగుల సంఖ్యతో, ఆసుపత్రి తీవ్ర ఒత్తిడిలో ఉందని ఆమె పేర్కొన్నారు. ప్రజా పాలన చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం నిర్వహణకు నిధులను కూడా విడుదల చేయడం లేదని సిరంజి ఉన్నప్పుడు పత్తి ఉండదు పత్తి ఉన్నప్పుడు సిరంజి ఉండదని ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితులు ఎంజీఎంలో నెలకొన్నాయని అన్నారు. ప్రాథమిక మందులు, ల్యాబ్ రియాజెంట్‌లు అందుబాటులో లేకపోవడం వల్ల రోగులు ప్రైవేట్ డయాగ్నస్టిక్స్ కోసం డబ్బు చెల్లించాల్సి వస్తుందని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ అయినా లేదా కాంగ్రెస్ అయినా, ప్రజలు బాధపడుతున్నారంటే రెండూ పార్టీలు కూడా తప్పు చేసినట్టే అని ఆమె అన్నారు. రాజకీయాలను పక్కన పెట్టి ఇప్పుడు ప్రభుత్వ ఆసుపత్రులలోని పేద రోగుల పై ప్రత్యేక దృష్టి పెడదామని ఆమె అన్నారు. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో మహిళా మంత్రులు ఉన్న ప్రజలకు ఒరిగిందేమీ లేదని వరంగల్ జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఇద్దరు మహిళా మంత్రులు ఉన్నప్పటికీ, మహిళా రోగుల దుస్థితి ఇంకా దారుణంగానే ఉందని కవిత అన్నారు. కొన్ని వార్డులలో, ఇద్దరు రోగులు ఒకే మంచం పంచుకుంటున్నారు. అయినప్పటికీ, వైద్యులు నర్సులు అసాధ్యమైన పరిస్థితుల్లో తమ వంతు కృషి చేస్తున్నారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మహిళా మంత్రులను నేరుగా ఉద్దేశించి కవిత మాట్లాడుతూ సీతక్క, సురేఖ అక్క ఇది రాజకీయాల గురించి నేను మాట్లాడడం లేదని దయచేసి సీకేఎం తో పాటు ఎంజీఎం ఆసుపత్రులను సందర్శించి పరిస్థితులను ప్రత్యక్షంగా చూడండి అని ఈ సందర్భంగా ఆమె కోరారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు నేను అంతర్గతంగా పనిచేశాను. ఇప్పుడు నేను ప్రజల కోసం బహిరంగంగా పని చేస్తున్నాను. అప్పుడు ఇప్పుడు నా లక్ష్యం ఒకటే తెలంగాణ అభివృద్ధే అని అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను తీవ్రస్థాయిలో విమర్శించారు. కేంద్రంలో బిజెపి మూడుసార్లు పాలిస్తే కాంగ్రెస్ తెలంగాణను రెండేళ్లుగా పాలిస్తున్న గతంలో పరిష్కరించబడిన సమస్యలను ఇప్పుడు పరిష్కరించబడక వాటిని విస్మరించినట్లయితే అది కచ్చితంగా ఈ ప్రభుత్వ వైఫల్యాన్ని చూపిస్తుందని ఆమె స్పష్టం చశారు. నేను ఇక్కడ ఓట్ల కోసం కాదు. ఇప్పుడు ఎన్నికలు లేవు. నేను రాజకీయాల కోసం రాలేదు, ప్రజల సమస్యలను అర్థం చేసుకొని పరిష్కరించడానికి సహాయం చేయడానికి మాత్రమే వచ్చానని ఆమె తెలిపారు. జనం బాట కార్యక్రమంలో సందర్శించిన ఐదు జిల్లాలను కవర్ చేస్తూ తెలంగాణ జాగృతి త్వరలో యాక్షన్ టేకెన్ రిపోర్ట్‌ను విడుదల చేస్తుందని ఈ సందర్భంగా కవిత ప్రకటించారు.

# రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## ఐ కె పి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.. పంట నష్టపోయిన రైతుల వివరాలు రేపటిలోగా సమర్పించాలి

**వరంగల్ మహా;** రైతులు పండించిన పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. పర్వతగిరి మండలం మాల్యా తండా, ఏనుగల్లు, చౌటపల్లి గ్రామాల్లో ఐ కె పి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా రైతులు కొనుగోలు కేంద్రంలో పోసుకున్న ధ్యానం కుప్పలను పరిశీలించి, ధాన్యం ఎప్పుడు తీసుకువచ్చారు? స్థానికంగా కల్పించిన వసతుల పై నేరుగా రైతులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం తేమ శాతాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని తమ సమీపంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి, మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసి కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని రైతులకు సూచించారు. భారీ వర్షాలకు నష్టపోయిన పంట వివరాలు ఆదివారం లోగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ రైతులను కోరారు. వ్యవసాయ అధికారులు పంట నష్టపోయిన ఏ ఒక్క రైతును వదలకుండా అర్హులైన రైతులందరి నష్ట వివరాలను రేపు సాయంత్రం లోగా నమోదు చేసి నివేదిక సమర్పించాలని వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ, ఇంచార్జి డిఆర్డీఓ రామిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, ఐకెపి సిబ్బంది, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు
# అందేలా చూడాలి

## వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి
### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ మహా;** ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన మహిళలు, పిల్లలకు చేరేలా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి మహిళా శిశు సంక్షేమ శాఖ ఇంజన రింగ్ , డి ఆర్ డి ఓ, క్రీడల, సంక్షేమ శాఖలు, శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మహిళా శిశు దివ్యాంగుల వయవృద్ధుల సంక్షేమ , శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమాలు, గర్భిణులకు బాలింతలకు అందుతున్న సేవలు, మిషన్ వాత్సల్య, శిశు సంరక్షణ కేంద్రాలు, బాల్యవివాహాల నిర్మూలన, పోషన్ అభియాన్, బేటి బచావో బేటి పడావో, చైల్డ్ హెల్ప్ లైన్, అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవసేవలు వంటి కార్యక్రమాలు అమలును కలెక్టర్ సమీక్షించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్వాడి కేంద్రాలకు సొంత భవనాల నిర్మాణాల పై దృష్టి సారించాలని, మొదటి ప్రాధాన్యత తీసుకున్న భవన నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలన్నారు. బేటి బచావో బేటి పడావో కార్యక్రమం కింద 2025 26 కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలలో గీజర్లు ఏర్పాటు చేయాలన్నారు. మహిళ, శిశు సంక్షేమ, యువజన క్రీడల శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మూడు నెలలపాటు కబడ్డీ ఖోఖో, వాలీబాల్ క్రీడలను 20 పాఠశాలల్లో నిర్వహించాలని, వాటి నిర్వహణకు అవసరమగు క్రీడా సామాగ్రి ఏర్పాటు చేయాలన్నారు. బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా వంద మంది కేజీబీవీ విద్యార్థులను నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ కు తీసుకెళ్లాలని కలెక్టర్ సూచించారు. బాల, బాలికల లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న 100 గ్రామాల్లో నిష్పత్తి సూచించే బోర్డులను గ్రామపంచాయతీలలో ప్రదర్శించుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అడ్వెంచర్ ఆక్టివిటీస్ లో భాగంగా ట్రైబల్ వెల్ఫేర్ విద్యార్థులను పాకాల, బటర్ఫ్లై పార్కు తీసుకెళ్లాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని ప్రతి అంగన్వాడీ కేంద్రంలో కనీస వసతులైన తాగునీరు, టాయిలెట్ డిసెంబర్ 15 నాటికి అందుబాటులోకి తీసుకోరావాలని సంబంధించిన ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు నశా ముక్త్ భారత అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఎక్సైజ్, వైద్య ఆరోగ్య, సంబంధిత శాఖల అధికారులతో కలిసి అవగాహన కార్యక్రమంలో నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ, ఇంఛార్జి డిఆర్డీఓ రామిరెడ్డి, జిడబ్ల్యూ ఓ రాజమణి, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, జిల్లా పంచాయితీ రాజ్ అధికారి ఇజ్జగిరి, జిల్లా బిసి, ఎస్సి, ఎస్టీ సంక్షేమ అధికారులు పుష్పలత, జిల్లా క్రీడల అధికారి అనిల్ భాగ్యలక్ష్మి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, సౌజన్య సిడిపిఓ లు మధురిమ, విద్య, సఖి, చైల్డ్ హెల్ప్‌లైన్, పోషన్ అభియాన్, డిహెచ్ఈడబ్లు సమన్వయకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# దళారులను నమ్మి మోసపోవద్దు

## హన్మకొండ ఏసీపీ నరసింహారావు

**హన్మకొండ మహా;** హనుమకొండ నగరంలో ఈనెల 10వ తేదీ నుండి జేఎన్ఎస్ స్టేడియంలో అగ్ని వీర్ ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ జరుగనున్న సందర్భంగా రాష్ట్ర నలుమూలల నుండి వస్తున్న అభ్యర్థుల ఉద్దేశించి హన్మకొండ ఏసిపి నరసింహారావు ఓ ప్రకటన ద్వారా పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ ఉద్యోగాల ఎంపిక ఆర్మీ రిక్రూట్మెంట్ సికింద్రాబాద్ వారి ఆధ్వర్యంలో జరిగే ఎంపికలు పూర్తి పారదర్శకంగా జరుగుతాయని ఉద్యోగం ఇప్పిస్తామని డబ్బులు తీసుకునే దళారుల మాటలు విని మోసపోవద్దని, అలాంటి వారు ఎవరైనా మీకు తెలిస్తే వెంటనే డయల్ 100 కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ముఖ్యంగా ఈ నెల 10 తేదీ నుండి 23 వరకు ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ జరుగుతున్న సందర్భంగా ప్రతిరోజు జె ఎన్ఎస్ గ్రౌండ్లో వాకింగ్, ఇతర స్పోర్ట్స్ ప్రాక్టీస్ చేసే వారికి లోపలికి అనుమతి ఉండదని, స్థానిక ప్రజలు ఈ విషయాన్ని గమనించి పూర్తిస్థాయిలో పోలీసులకు సహకరించాలని ఏసిపి కోరారు.




## డివిజన్ లో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి
# జన్మదిన వేడుకలు

### అధ్యక్షుడు కురిమిళ్ళ సంపత్ కుమార్

**వరంగల్ మహా;** వరంగల్ తూర్పు నియోజకవర్గం 28వ డివిజన్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి డైనమిక్ లీడర్ ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు డివిజన్ అధ్యక్షుడు కురిమిళ్ళ సంపత్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్టి మల్ల రమేష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్ విచ్చేసి వరంగల్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా భారీ కేక్ కటింగ్ చేసి పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతేకాకుండా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, టిపిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఐలోని వెంకన్న మాటేటి నవీన్ కుమార్ బట్టు కృష్ణంరాజు, కన్నోజు జలంధర్, బి శ్రీకాంత్, దుర్గేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తలు కాంగ్రెస్ సీనియర్ నాయకులు గజ్జల శ్రవణ్ కుమార్ ఠాగూర్ రానా సింగ్, వరంగల్ నగర కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు నారగోని స్వప్న , డివిజన్ల అధ్యక్షులు సకిలాల రజనీకాంత్, జన్ను వివేక్, కుసుమ సతీష్ బోట్ల ప్రసాద్ , కొండా దంపతుల అభిమానులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**బెల్లంపల్లి, మహా:** బెల్లంపల్లి పట్టణంలో ని కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 56వ జన్మదినోత్సవ వేడుకలను వైభవంగా కాంగ్రెస్ శ్రేణులు ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాలమేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పిసిసి కమిటీ మెంబర్ చిలుముల శంకర్ తోపాటు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులుముచ్చర్ల మల్లయ్య, రాష్ట్ర టీపీసీసీ ప్రచార కమిటీ కన్వీనర్ స్వామి, మాజీ బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రామచందర్ తదితర నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరిపి వారు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిచేందుకు సీఎం రేవంత్ రెడ్డి తనదైన ముద్ర వేసుకుంటూ పాలనను కొనసాగిస్తున్నారని ప్రజా సంక్షేమ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదని అందుకు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేలా కృషిచేసిన సేవలను రాష్ట్ర అధిష్టానం గుర్తించి సీఎం పదవిని కట్టబెట్టడం జరిగిందని పేర్కొన్నారు. రానున్న కాలంలోనూ కాంగ్రెస్ పార్టీకి అధికారంవచ్చేలా రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ శ్రేణులు ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసేలా కొనసాగుతామని ఈ సందర్భంగా వారు ప్రకటించారు.మాజీ మున్సిపల్ చైర్పర్సన్ మత్తమారి సూరిబాబు,నాయకులు దావ రమేష్ బత్తుల రవి, మాజీ కౌన్సిలర్ గెల్లి రాజలింగు,కాంగ్రెస్ పార్టీఅన్నిఅనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.



# సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా మెగా రక్త దానం

**బెల్లంపల్లి, మహా:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని తాండూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని శనివారం రోజు నిర్వహిం చారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కాంగ్రెస్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమరి సూరిబాబు, మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ర్కూరి రామచందర్, టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ముఖ్యనాయకులు మరియు బ్లడ్ డొనేట్ చేయడానికి అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, అధికారులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.





## ఎమ్మెల్యే నాగరాజు ఆధ్వర్యంలో
# సీఎం జన్మదిన వేడుకలు

**వరంగల్ మహా;** హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తో కలిసి తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ స్థానిక ఓటర్లు, నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి వారి అభిమానాన్ని చాటుకున్నారు.

# ఘనంగా సీయం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

## కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో కార్యక్రమం
## పెద్ద సంఖ్యలో హాజరైన కాంగ్రెస్ శ్రేణులు..భారీ కేక్ కట్ చేసి సంబరాలు



**ఆదిలాబాద్ మహా :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం ప్రజా సేవాభవన్ లో ఘనంగా జరిగాయి. శనివారం పెద్ద సంఖ్యలో హాజరైన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీ కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొన్నారు.సీయం రేవంత్ రెడ్డి కి అందరూ కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు గుడిపల్లి నగేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అనేక ప్రజోపయోగ సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజాపాలన కొనసాగిస్తున్నారని కొనియాడారు. కేసీఆర్ ఫ్యామిలీ అవినీతిని ఎక్కడికక్కడ ఎండగడుతూ దూసుకుపోతున్నారన్నారు. సుపరి పాలన అందిస్తూ రాష్ట్ర ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నారని కొనియాడారు.ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రజలకు ఇంకా ఎనలేని సేవలందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దిగంబర్ రావు పటేల్,గుడిపెల్లి నగేష్, సామ రూపేష్ రెడ్డి,లోక ప్రవీణ్ రెడ్డి,మునిగెల విట్టల్, బండి దేవిదాస్ చారి, ఎం ఏ షకీల్, రాంకుమార్, శ్రీలేఖ, షబాన, ఆలం రూపారోస్ ,ఇజ్జగిరి సంజయ్, మహ్మద్ రఫీఖ్, కందుల సుకెందర్,చుక్కబొట్ల రాకేష్, అజయ్, పుంద్రు నరేష్ రెడ్డి, ఖయ్యుమ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత

**ఆదిలాబాద్, మహా:** బాల్య వివాహాలను నియంత్రించడానికి ప్రతి ఒక్కరు బాధ్యతగా మెలగాలని డీసీపీవో రాజేంద్రప్రసాద్, డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ యశోదలు అన్నారు. జిల్లా మహిళా, శిశు సంక్షేమ, దివ్యాంగులవయోవృద్ధుల సంక్షేమ శాఖ, బేటీ బచావో బేటీ పదావో, ష్యూర్ఎన్జీవో ఆధ్వర్యంలో బాల్య వివాహ అవగాహన సదస్సుకార్యక్రమాన్ని రూరల్ మండలం అనుకుంట గ్రామంలోని మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బాల్య వివాహం చట్టం, బాల్య వివాహం వల్ల కలిగే నష్టాలు, అత్యవసర టోల్ ఫ్రీ నంబర్ల గురించి అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో 1098, 181, 100 నంబర్లకు తక్షణ సమాచారం అందించాలన్నారు. బాల్యవివాహ నిషేధ చట్టం అమలులో ఉందని, బాల్యవివాహం నిర్వహించినా లేదా సహకరించినా రూ. లక్ష వరకు జరిమానా, 2 సంవత్సరాల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు. ష్యూర్ ఎన్జీవో ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించి స్కూల్ గోడలపై అతికించారు. అలాగే విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.




# పారిశుద్ధ్య సిబ్బందికి, డ్రైవర్లకు ప్రోత్సాహకాలు

## నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

**వరంగల్ మహా;** ఇటీవల కురిసిన భారీ వర్షాలనేపథ్యంలో వరద ముంపు ప్రాంతాల్లో విస్తృతమైన సేవలందించిన పారిశుద్ధ్య సిబ్బందికి ప్రోత్సాహకాలు అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పారిశుద్ధ్య సిబ్బంది, డ్రైవర్ లకు వెయ్యి రూపాయల చొప్పున ప్రోత్సాహకాలు అందజేయనున్నట్లు గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ నేడోక సంయుక్తంగా చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ కమిషనర్ తాను ఇందుకోసం చర్యలు చేపట్టి సిబ్బందికి ప్రోత్సాహకం అందేలా చూస్తామని ,ఇదే క్రమం లో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఉద్దేశంతో హార్టికల్చర్, నీటి సరఫరా లో పనిచేసే సిబ్బంది కలెక్టర్ గెజిట్ నోటిఫికేషన్ ప్రకారంగా (జీ ఓ నెం.16 ప్రకారం) మలేరియా విభాగ సిబ్బందికి పెంచిన విధం గా పెండింగ్ అప్రూవల్ చేసి చెల్లించడం జరుగుతుందని, జవాన్ లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే కాకుండా వారికి కూడా స్కిల్డ్ లేబర్ కింద కౌన్సిల్ ద్వారా అప్రూవల్ తీసుకుని జీ ఓ నెం.16 ప్రకారం వేతనాలు చెల్లించడం జరుగుతుందని, బల్దియా కు చెందిన భారీ (హెవీ వెహికిల్స్) వాహనాలు నడిపే సిబ్బంది వేతనాల పెంపు కోసం గతం లోనే ప్రతిపాదించిన ఫైల్ కు కౌన్సిల్ ఆమోదం తెలుపడం జరిగిందని, ఈ క్రమంలో వారికి కూడా వేతనాలు పెంచడం జరుగుతుందని, కార్మికులకు సంబంధించిన సమస్యలను తీరుస్తామని, 61 సం.లు పైబడి అనారోగ్యానికి గురైన సిబ్బంది కి మెడికల్ గ్రౌండ్స్ లో భాగంగా వారి స్వీయ ఆమోదం మేరకు వారి కుటుంబీకులను విధుల్లోకి తీసుకోవడం జరుగుతుందని, ఇందుకోసం తేదీని త్వరలో ప్రకటిస్తామని, సంవత్సరంలో మూడు కాలాలకు అనుగుణంగా దుస్తులను అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇందుకోసం అధికారులు సమగ్ర సమాచారంతో ఫైల్స్ ను తయారు చేసి వెంటనే ఆమోదం కోసం పంపాలని ఆదేశించామని తెలిపారు. ఇవే కాకుండా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పూర్తి స్థాయి లో పరిష్కరించాలనే సంకల్పం తో గతంలో మాదిరిగా రెండు (షిఫ్టు) పూటలు (ఉదయం, మధ్యాహ్నం) మాత్రమే బయోమెట్రిక్ అటెండెన్స్ వేసే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు, విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికులకు కార్పొరేషన్ తరఫున చేయూత అందిస్తున్నామని, అంతేకాకుండా ప్రభుత్వం తరపు నుండి కూడ నష్టపరిహారం అందేలా చూస్తామని, ఇందుకోసం ప్రభుత్వానికి లేఖ రాశామని అన్నారు. పారిశుద్ధ్య సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు కార్పొరేట్ ఆసుపత్రుల తో సమన్వయం చేసుకుంటూ అన్ని రకాల పరీక్షలు నిర్వహించడం తో పాటు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రుల సహకారం తో పారిశుద్ధ్య సిబ్బందికి సంపూర్ణ వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.




## 35 టన్నుల బంగారాన్ని ఆర్బీఐ అమ్మేసిందా?



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) తన పసిడి నిల్వలలో నుంచి 35 టన్నుల బంగారాన్ని అమ్మేసినట్లు కొన్ని మీడియా సంస్థలు, సోషల్ మీడియాలో కథనాలు విస్తృతంగా వచ్చాయి. ఈ కథనాలను దేశ అత్యున్నత బ్యాంక్ ఖండించింది. ఈ వార్తలపై ఫ్యాక్ట్ చెక్ నిర్వహించిన ప్రభుత్వ వార్తా సంస్థ పీఐబీ ఫ్యాక్ట్ చెక్ యూనిట్ అవన్నీ ఫేక్ అని తెలుస్తూ 'ఎక్స్'లో పోస్ట్ చేయగా దాన్ని ఆర్బీఐ రీ ట్వీట్ చేస్తూ సెంట్రల్ బ్యాంక్ అటువంటి అమ్మకం జరగలేదని స్పష్టం చేసింది. ఆర్బీఐకి సంబంధించి సోషల్ మీడియాలో వస్తున్న అవాస్తవ సమాచారం పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఖచ్చితమైన వివరాలు, అప్‌డేట్‌ల కోసం తమ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచిస్తూ ఆర్బీఐ తన అధికారిక ఎక్స్ హ్యాండిల్లో పోస్ట్ చేసింది. ప్రపంచంలో బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో అనేక ప్రధాన కేంద్ర బ్యాంకులు తమ బంగారం నిల్వలను పెంచుకుంటున్నాయి. అభివృద్ధి చెందుతున్న అనేక దేశాల ఆర్థిక వ్యవస్థలు, ముఖ్యంగా యూఎస్ డాలర్ నుండి వైవిధ్యపరచడానికి తమ పసిడి నిల్వలను పెంచుకుంటున్నాయి. 2022లో రష్యా రిజర్వ్ ఆస్తులను స్తంభింపజేసిన తర్వాత ఈ ధోరణి ఊపందుకుంది. భారతీయ రిజర్వ్ బ్యాంకు వద్ద ప్రస్తుతం (2025 సెప్టెంబర్ చివరి నాటికి) 880.8 టన్నుల బంగారం నిల్వలు ఉన్నాయి. వీటి అంచనా విలువ దాదాపు 9 లక్షల కోట్లకు పైనే. వీటిలో 575.8 టన్నులు భారత్‌లో ఉండగా 290.3 టన్నులు విదేశాల్లో బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్, బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ సెటిల్మెంట్స్ వంటి వాటి వద్ద ఉన్నాయి.


## టెస్లా బాస్‌కు భారీ ప్యాకేజ్



ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడైన ఎలాన్ మస్క్.. త్వరలో మొట్టమొదటి ట్రిలియనీర్ కానున్నారు. టెస్లా కంపెనీ నుంచి ఆయనకు ట్రిలియన్ డాలర్ల వేతనం అందించడానికి.. కంపెనీ వాటాదారులలో 75 శాతం కంటే ఎక్కువ మంది అంగీకరించారు. రానున్న దశాబ్దంలో.. టెస్లా అనుకున్న లక్ష్యాలను చేరుకుంటే.. భారీ ప్యాకేజీ అందుతుందని వారు షరతులు పెట్టారు. గరిష్ఠ వేతన ప్యాకేజీ అందుకోవాలంటే మస్క్ కొన్ని లక్ష్యాలను సాధించాల్సి ఉంటుంది. ఇందులో 2 కోట్ల వాహనాలు, 10 లక్షల రోబోటాక్సీలు, 10 లక్షల హ్యూమనాయిడ్ రోబోట్ల విక్రయించాలి. కంపెనీ సుమారు 400 బిలియన్ డాలర్ల స్థూల లాభాన్ని పొందాలి. ఈ లక్ష్యాలను చేరుకోవాలంటే, మార్కెట్ విలువ ప్రస్తుత 1.5 ట్రిలియన్ డాలర్ల నుంచి 8.5 ట్రిలియన్ డాలర్లకు చేరాలి. ఎలాన్ మస్క్ ప్యాకేజీ.. 2018లో తీసుకున్న ప్యాకేజీతో పోలిస్తే సుమారు 18 రెట్లు ఎక్కువ (56 బిలియన్ డాలర్లు). కాగా బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, మస్క్ ప్రస్తుత నికర విలువ దాదాపు 460 బిలియన్ డాలర్లు. ఈయన టెస్లా, స్పేస్‌ఎక్స్, ఎక్స్‌ఏఐల ద్వారా ఎక్కువ ఆర్జిస్తున్నారు. మైక్రోసాఫ్ట్, యాపిల్ సీఈఓల వేతనాలు భారీగా ఉన్నప్పటికీ.. మస్క్ వేతనంతో పోలిస్తే చాలా తక్కువ అని తెలుస్తుంది. ప్రపంచంలోని దిగ్గజ కంపెనీల సీఈఓల వేతనాల విషయానికి వస్తే..


- సత్య నాదెళ్ల (మైక్రోసాఫ్ట్): 79.1 మిలియన్ డాలర్లు
- టిమ్ కుక్ (యాపిల్): 74.6 మిలియన్ డాలర్లు
- జెన్సన్ హువాంగ్ (ఎన్విడియా): 49.9 మిలియన్ డాలర్లు
- డేవిడ్ రిక్స్ (ఎలీ లిల్లి): 29.2 మిలియన్ డాలర్లు
- మార్క్ జుకర్ బర్గ్ (మెటా): 27.2 మిలియన్ డాలర్లు
- సుందర్ పిచాయ్ (ఆల్ఫాబెట్): 10.7 మిలియన్ డాలర్లు
- హాక్ టాన్ (బ్రాడ్ కామ్): 2.6 మిలియన్ డాలర్లు
- ఆండీ జస్సీ (అమెజాన్): 1.6 మిలియన్ డాలర్లు
- వారెన్ బఫెట్ (బెర్క్‌షైర్ హాత్‌వే): 4 లక్షల డాలర్లు

## అమల్లోకి IRCTC కొత్త రూల్..




ఐఆర్‌సీటీసీ.. వెబ్‌సైట్, మొబైల్ యాప్ ద్వారా ట్రైన్ టికెట్ బుకింగ్ ప్రక్రియలో మరో మార్పును ప్రవేశపెట్టింది. రిజర్వేషన్ వ్యవస్థ ప్రయోజనాలను ప్రయాణీకులకు చేరేలా చూడటం, మోసాలను నివారించడమే లక్ష్యంగా ఆధార్ ఆధారిత ధృవీకరణను తప్పనిసరి చేస్తూ దీనిని ప్రవేశపెట్టింది. రిజర్వేషన్ ప్రారంభమైన మొదటి 15 నిమిషాలలో IRCTC వెబ్‌సైట్ లేదా యాప్ ద్వారా రిజర్వ్ చేయబడిన రైలు టిక్కెట్లను బుక్ చేసుకునే ప్రయాణీకులకు.. ఆధార్ ఆధారిత ధృవీకరణ తప్పనిసరి. పదిహేను నిమిషాల తర్వాత మాత్రమే అధీకృత ఏజెంట్లు టిక్కెట్లు రిజర్వేషన్ తీసుకునేందుకు అవకాశం ఉంటుందని పేర్కొంది. అయితే ఇండియన్ రైల్వేస్ కంప్యూటరైజ్డ్ PRS కౌంటర్ల ద్వారా రిజర్వ్డ్ టిక్కెట్ల బుకింగ్ విషయంలో ఎటువంటి మార్పు లేదు. తాజా మార్గదర్శకాల ప్రకారం, ఉదయం వేళల్లో రిజర్వ్ చేయబడిన రైలు టిక్కెట్లను బుక్ చేసుకోవడానికి ఆధార్ ఆధారిత ధృవీకరణను IRCTC తప్పనిసరి చేసింది. ఎవరైతే ఆధార్ ధృవీకరణ చేశారో.. వారే టిక్కెట్లను బుక్ చేసుకోగలరు. ఇది 2025 అక్టోబర్ 28 నుంచి అమల్లోకి వచ్చింది.

## సేవింగ్స్ అకౌంట్ ఉంటే రూ.7,500 క్యాష్‌బ్యాక్!!



రోజువారీ ఖర్చుల కోసం మీరు యూపీఐ ద్వారా చెల్లింపులు చేస్తుంటే, ఈ ఆఫర్ మీకోసమే! ప్రైవేట్ రంగానికి చెందిన డీసీబీ బ్యాంక్ (DCB Bank) తన హ్యాపీ సేవింగ్స్ ఖాతాదారులకు ప్రత్యేక క్యాష్‌బ్యాక్ ఆఫర్‌ను ప్రకటించింది. హ్యాపీ సేవింగ్స్ అకౌంట్స్ ద్వారా చేసే యూపీఐ లావాదేవీలపై కస్టమర్లు నెలకు రూ .625 వరకు, సంవత్సరానికి రూ .7,500 వరకు సంపాదించవచ్చు.

**క్యాష్ బ్యాక్ ఎలా పొందాలంటే..**

ఈ ఆఫర్‌ను సద్వినియోగం చేసుకోవడానికి, మీరు డీసీబీ బ్యాంక్‌లో హ్యాపీ సేవింగ్స్ ఖాతాను తెరవాలి. తరువాత ఈ ఖాతాలోని మొత్తాన్ని ఉపయోగించి యూపీఐ ద్వారా (డెబిట్ లావాదేవీలు) చేసే చెల్లింపులపై బ్యాంకు ప్రతి త్రైమాసికం లేదా మూడు నెలలకోసారి క్యాష్‌బ్యాక్‌ను మీ ఖాతాలో జమచేస్తుంది.

**నిబంధనలు, ప్రయోజనాలు**

ఖాతాలో కనీసం రూ.10,000 సగటు నెలవారీ బ్యాలెన్స్ (AMB) నిర్వహించడం తప్పనిసరి. క్యాష్ బ్యాక్ కు అర్హత సాధించడానికి, సగటు త్రైమాసిక బ్యాలెన్స్ (AQB) రూ. 25,000 లేదా అంతకంటే ఎక్కువ ఉండాలి.


కనీస లావాదేవీ మొత్తం రూ. 500.

ఆర్టీజీఎస్, నెఫ్ట్, ఐఎంపీఎస్ లావాదేవీలు ఉచితం. డీసీబీ బ్యాంక్ ఏటీఎం నుంచి అపరిమిత ఉచిత లావాదేవీలు


**యూపీఐ అంటే..**

యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (UPI)అనేది ఒక డిజిటల్ చెల్లింపు వ్యవస్థ. దీంతె మీ మొబైల్ ఫోన్ ద్వారా రోజులో 24 గంటలు, వారానికి 7 రోజులు తక్షణం డబ్బును పంపడం లేదా స్వీకరించడం సాధ్యమవుతుంది. ఈ వ్యవస్థను నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (NPCI) అభివృద్ధి చేసింది. యూపీఐ ద్వారా మీ బ్యాంకు ఖాతాను గూగుల్ పే, ఫోన్‌పే, పేటీఎం, భీమ్ వంటి యాప్‌లతో అనుసంధానం చేయవచ్చు.


## నన్నెవరూ తొలగించలేరు: రాబర్ట్ కియోసాకి



ఆర్థిక రచయిత, వ్యాపారవేత్త రాబర్ట్ కియోసాకి ఈ సంవత్సరం తన థాంక్స్ గివింగ్ సందేశాన్ని తొలగింపులను ఎదుర్కొంటున్న అమెరికన్ ఉద్యోగుల పట్ల కరుణను వ్యక్తం చేయడానికి ఉపయోగించారు. అదే సమయంలో ఉద్యోగం కంటే కూడా వ్యాపారం, వ్యవస్థాపకత ప్రాముఖ్యతపై తన దీర్ఘకాల నమ్మకాన్ని పునరుద్ఘాటించారు. సోషల్ మీడియాలో పంచుకున్న ఒక పోస్ట్‌లో, 'రిచ్ డాడ్ పూర్ డాడ్' రచయిత ఉపాధి కన్సల్టెన్సీ ఛాలెంజర్, గ్రే & క్రిస్మస్ నుంచి వచ్చిన తాజా డేటాను ఉదహరించారు. ఇది 1,53,000 మంది అమెరికన్ ఉద్యోగులు ఈ హాలిడే సీజన్‌లో (క్రిస్మస్ వేళ) ఉద్యోగాలు కోల్పోతారని నివేదించింది. 'నా హృదయం ముక్కలైంది. ఎవరి జీవితంలోనైనా కొన్ని సంఘటనలు ఉద్యోగం కోల్పోవడం కంటే కూడా బాధాకరంగా ఉంటాయి' అని రాసుకొచ్చిన కియోసాకి ఎంటర్‌ప్రెన్యూర్‌గా తన సొంత అనుభవాన్ని ప్రతిబింబించారు. తానెప్పుడూ తొలగింపునకు గురికాలేదని పేర్కొన్నారు. ఏదేమైనా, సాంప్రదాయ ఉపాధిపై ఆధారపడే వారిపై ఉద్యోగం కోల్పోవడం.. భావోద్వేగ, ఆర్థిక ప్రభావాన్ని చూపుతుందని ఆయన అంగీకరించారు. "నేను ఎంటర్‌ప్రెన్యూర్‌ను కాబట్టి నన్ను ఎప్పుడూ, ఎవరూ తొలగించలేరు.ఎందుకంటే నేను ఉద్యోగిని కాదు" అన్నారు కియోసాకి. అయితే తన స్నేహితుల్లో కొందరి తండ్రులు ఉద్యోగాలు కోల్పోయారని, ఇది కుటుంబం మొత్తాన్ని బాధించే అంశమని పేర్కొన్నారు. ఆర్థిక స్వాతంత్ర్యం ఆవశ్యతను ఎత్తిచూపుతూనే ఆనందంగా ఉండాల్సిన పండుగ వేళ ఉద్యోగాలు కోల్పోయినవారికి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. అటువంటివారి పట్ల మరింత కరుణ, దయ కలిగిఉండాలని, అవసరమైతే వారి బాధ్యతను తీసుకోవాలని తన సందేశంలో సూచించారు.



# దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL



## చైనా అమ్ముల పొదిలో అత్యాధునిక నౌక

### నేవీ చేతికి ఫుజియాన్ విమాన వాహన నౌక

ప్రపంచంలో ఎలక్ట్రో మ్యాగ్నటిక్ వ్యవస్థ ఉన్న రెండో నౌకగా గుర్తింపు

ఇప్పటివరకు అమెరికా యూఎస్ఎస్ గెరాల్డ్ ఫోర్డ్‌కు మాత్రమే ఈ సామర్థ్యం

చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ సమక్షంలో ఫుజియాన్ కమిషనింగ్



**బీజింగ్:** వాణిజ్యంలోనూ, సైనిక శక్తిలోనూ అమెరికాను ఢీకొడుతున్న చైనా.. తన నౌకాదళాన్ని మరింత శక్తిమంతం చేసే చర్యల్లో మరో ముందడుగు వేసింది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఫుజియాన్ విమాన వాహక నౌకను నౌకాదళానికి అందించింది. ఇందులో అత్యంత ఆధునికమైన ఎలక్ట్రోమ్యాగ్నటిక్ వ్యవస్థ (ఈమల్స్)ను అమర్చారు. ఈ వ్యవస్థ ఇప్పటివరకు ప్రపంచంలో అమెరికా విమాన వాహకనౌక యూఎస్ఎస్ గెరాల్డ్ ఆర్ ఫోర్డ్‌లో మాత్రమే ఉంది. ఇటీవల హైనాన్ ప్రావిన్స్‌లోని సన్యా పోర్టులో చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ స్వయంగా ఈ నౌకను నౌకాదళానికి అందించినట్టు ఆ దేశ అధికారిక మీడియా సంస్థ జిన్‌హువా పేర్కొంది. అయితే, ఈ నౌకలో ఇంకా ఎలాంటి సాంకేతిక పరిజ్ఞానం వాడారన్న విషయాన్ని చైనా అత్యంత గోప్యంగా ఉంచుతోంది. అయితే, ఆ దేశ మీడియా రిపోర్టుల ప్రకారం ఈ నౌకపై జే-15టీ, జే-35, కాంగ్‌జింగ్-600 వంటి యుద్ధ విమానాలను మోహరించనున్నట్టు తెలిసింది. నౌకపై ఈ విమానాల టేకాఫ్, ల్యాండింగ్ టెస్టులు పూర్తయ్యాకే కమిషనింగ్ చేశారని జిన్‌హువా పేర్కొంది. ఈ నౌక బరువు 80 వేల టన్నులు.

### ఎమిటీ ఈమల్స్?

విమాన వాహక నౌక పైనుంచి యుద్ధ విమానాలు రాకపోకలు సాగించటమే అత్యంత కీలకమైన అంశం. చాలా తక్కువ నిడివి ఉండే రన్‌వే పై టేకాఫ్ కావటం, ల్యాండింగ్ చేయటం క్లిష్టమైన పని. సంప్రదాయ విమానవాహక నౌకలో ల్యాండింగ్, టేకాఫ్ సమయంలో విమానాన్ని బయటి నుంచి నియంత్రించేందుకు టర్బైన్ టెక్నాలజీని వాడుతారు. గెరాల్డ్ ఆర్ ఫోర్డ్, ఫుజియాన్‌లో ఎలక్ట్రోమ్యాగ్నటిక్ టెక్నాలజీని వాడారు.

ఈ వ్యవస్థ ద్వారా యుద్ధ విమానం తక్కువ సమయంలో ఎక్కువ శక్తి పుంజుకుని గాల్లోకి ఎగిరేందుకు బయటి నుంచి శక్తిని అందిస్తారు. ల్యాంగింగ్ సమయంలోనూ విమానం నిర్దేశిత ప్రదేశాన్ని దాటి ముందుకు వెళ్లి సముద్రంలో పడిపోకుండా ఈ అయస్కాంత శక్తి నియంత్రిస్తుంది. సంప్రదాయ టెక్నాలజీలతో పోల్చితే ఎలక్ట్రోమ్యాగ్నటిక్ వ్యవస్థ సాంకేతికంగా క్లిష్టమైనదే అయినప్పటికీ.. దాని నిర్వహణ సులభం. అయితే, ఏవైనా సమస్యలు వస్తే మాత్రం రిపేర్లకు చాలా ఖర్చవుతుంది.

### అమెరికాను మించి చైనా నౌకాశక్తి

**ప్రపంచంలో అత్యంత భారీ నౌకాదళం ఉన్న దేశంగా అమెరికాను వెనక్కు నెట్టి చైనా అవతరించింది. అమెరికా వద్ద ప్రస్తుతం 219 యుద్ధ విమానాలు ఉండగా, చైనా వద్ద 234 ఉన్నాయి. చైనా వద్ద ఇప్పటికే ఉన్న మూడు విమాన వాహక నౌకలు సంప్రదాయ ఇంధన శక్తితో పనిచేస్తాయి. దీంతో ఆ దేశం కొత్తగా అణుశక్తితో నడిచే దలియాన్ అనే నాలుగో విమాన వాహక నౌకను నిర్మిస్తోంది. భారత్ వద్ద ఐఎస్ఎస్ విక్రాంత్, ఐఎన్ఎస్ విక్రమాదిత్య అనే రెండు విమాన వాహక నౌకలు ఉన్న సంగతి తెలిసిందే. దక్షిణ చైనా సముద్రంతోపాటు సుదూర సముద్ర ప్రాంతంలో తన ఆధిపత్యాన్ని చాటుకొనేందుకు చైనా నౌకా శక్తిని భారీగా పెంచుతోందని చైనా మిలిటరీ వ్యవహారాల నిపుణుడు ఝూంగ్ జున్‌షే ఆ దేశ వార్తా సంస్థ గ్లోబల్ టైమ్స్‌తో తెలిపారు.**

## జీ20 సదస్సును బహిష్కరిస్తున్నాం..

### ట్రంప్ సంచలన ప్రకటన



ట్రంప్‌కు దక్షిణాఫ్రికా కౌంటర్..

**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఈ ఏడాది దక్షిణాఫ్రికాలో జరగనున్న జీ20 సదస్సును అమెరికా బాయ్‌కాట్ చేస్తున్నట్టు ట్రంప్ తాజాగా ఓ ప్రకటనలో తెలిపారు. ఇదే సమయంలో జీ20 గ్రూప్ నుంచి దక్షిణాఫ్రికాను తొలగించాలని డిమాండ్ చేశారు. అయితే, ఇందుకు గల కారణాలను ట్రంప్ వెల్లడించారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా వేదికగా..'జీ20 సదస్సు దక్షిణాఫ్రికాలో జరగడం పూర్తిగా అవమానకరం. ఆ దేశంలో మైనార్టీలు అయిన తెల్లజాతి రైతులపై హింస, ఆస్తుల స్వాధీనం, హత్యలు జరుగుతున్నాయి. అక్కడ జరుగుతున్న దారుణాలు ప్రపంచానికి తెలియాలి. అందుకే అమెరికా జీ20 సదస్సుల్లో అమెరికా పాల్గొనడం లేదు. జీ20 దేశాల అధినేతల సదస్సుకు అమెరికా నుంచి ఎవరూ హాజరు కావడం లేదు. ఈ సదస్సును బహిష్కరిస్తున్నాం' అని చెప్పుకొచ్చారు. అయితే, ఇటీవల మియామిలో చేసిన ప్రసంగంలో దక్షిణాఫ్రికాను జీ20 గ్రూప్ నుంచి తొలగించాలని డిమాండ్ చేసిన ట్రంప్, తాజాగా అక్కడ జరిగే సదస్సును బహిష్కరించాలని నిర్ణయించారు. కాగా, తెల్లజాతి ఆఫ్రికన్ రైతులు దక్షిణాఫ్రికాలో దాడులకు గురవుతున్నారని, అక్కడి సర్కారు వారిని రక్షించడంలో విఫలమైందంటూ ఆరోపించారు. ఈ క్రమంలో దక్షిణాఫ్రికాకు చెందిన తెల్లజాతీయుల కోసం ట్రంప్ ప్రభుత్వం చర్యలు కూడా చేపట్టింది. వలసదారులకు ఆశ్రయం ఇస్తున్నట్టు ప్రభుత్వం తెలిపింది.

**ట్రంప్‌కు దక్షిణాఫ్రికా కౌంటర్..**

అధ్యక్షుడు ట్రంప్ ఆరోపణలను దక్షిణాఫ్రికా ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. తమ దేశంలో తెల్లజాతి ప్రజలు ఇప్పటికీ నల్లజాతి ప్రజల కంటే ఎక్కువ స్థాయి జీవన ప్రమాణాలతో జీవిస్తున్నారని స్పష్టం చేసింది. తెల్లజాతి రైతులపై వివక్ష, హింస జరుగుతున్నట్టు అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు తప్పుడు సమాచారం అందినట్లు తెలిపింది.

**నవంబర్ 22-23 తేదీల్లో సదస్సు..**

ఇక, జీ20 సదస్సు ఈ ఏడాది నవంబర్ 2223 తేదీల్లో దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్‌లో జరగనుంది. ఈ సదస్సు ఆఫ్రికా ఖండంలో జరగడం ఇదే మొదటిసారి. వాస్తవానికి ట్రంప్ ఇప్పటికే తాను జీ20 సదస్సుకు హాజరు కావట్లేదని ఇప్పటికే ప్రకటించారు. ఈ క్రమంలో ఆయన స్థానంలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ హాజరవుతారని అందరూ అనుకున్నారు. కానీ, ఇప్పుడు వాన్స్ కూడా తన ప్రయాణాన్ని రద్దు చేసినట్టు అధికార వర్గాలు వెల్లడించాయి. ఇదిలా ఉండగా, ఈ ఏడాది ప్రారంభంలో జీ20 విదేశాంగ మంత్రుల సమావేశం జరిగింది. ఆ సమావేశాన్ని కూడా అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో బహిష్కరించారు.

## మాలీలో ఐదుగురు భారతీయుల కిడ్నాప్ కలకలం




పశ్చిమ ఆఫ్రికా దేశం ఐదుగురు భారతీయుల కిడ్నాప్ వార్త కలకలం రేపింది. ఈ విషయాన్ని భద్రతా వర్గాలు శుక్రవారం ధృవీకరించాయి. ఒక పక్క అశాంతి, జిహాదీ హింసతో అల్లాడిపోతుండగా మరోపక్క కోబ్రీ సమీపంలో ఉగ్రవాదుల చేతిలో భారతీయుల కిడ్నాప్ మరింత ఆందోళన రేపింది. పశ్చిమ మాలిలోని కోబ్రీ సమీపంలో గురువారం కార్మికులను ముష్కరులు కిడ్నాప్ చేశారని, వారు విద్యుదీకరణ ప్రాజెక్టులపై పనిచేస్తున్న కంపెనీలో పనిచేస్తున్నారని భద్రతా వర్గాలు AFPకి తెలిపాయి. మరోవైపు బాధితులు పనిచేస్తున్న కంపెనీ కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించింది. ముందుజాగ్రత్త చర్యగా మిగిలిన వారిని రాజధాని బమాకోకు సురక్షితంగా తరలించినట్లు కంపెనీ ప్రతినిధి ఒకరు తెలిపారు. అయితే తామే ఈ కిడ్నాప్ చేసినట్టు ఇప్పటివరకు ఏ గ్రూపు ప్రకటించలేదు. 2012 నుండి తిరుగుబాట్లు, ఘర్షణలతో అట్టుడుకుతున్న దేశంలో విదేశీయులను లక్ష్యంగా చేసుకుని కిడ్నాప్‌లు సర్వసాధారణంగా మారిపోయాయి. అల్‌ఖైదాదీ సంబంధిత గ్రూప్ ఫర్ ది సపోర్ట్ ఆఫ్ ఇస్లాం అండ్ ముస్లిమ్స్ (JNIM) జిహాదీలు సెప్టెంబర్‌లో బమాకో సమీపంలో ఇద్దరు ఎమిరాటీ జాతీయులను మరియు ఒక ఇరానియన్‌ను కిడ్నాప్ చేశారు. 50 మిలియన్ల డాలర్ల చెల్లింపు తరువాత వారిని గత వారం విడుదల చేశారు.



# ఈ ఫోన్ నంబర్ నాది కాదు

## రుక్మిణి వసంత్

కాంతార చాప్టర్ 1 విడుదల తర్వాత రుక్మిణి వసంత్ పేరు పాన్ ఇండియా రేంజ్‌లో పాపులర్ అయిపోయింది. దీంతో కొందరు కేటుగాళ్ళు తన పేరు చెప్పుకుని మోసాలు చేసేందుకు రెడీ అయిపోయారు. ఈ విషయాన్ని గుర్తించిన రుక్మిణి వసంత్ తాజాగా తన సోషల్‌మీడియా ఖాతాలో ఒక పోస్ట్ షేర్ చేసింది. తన పేరు మీద జరుగుతున్న మోసాల గురించి ఆమె పేర్కొంది. నా పేరు చెబుతూ ఒక వ్యక్తి 9445893273 ఈ నంబర్‌తో వివిధ వ్యక్తులకు కాల్స్ చేస్తున్నట్లు నా దృష్టికి వచ్చింది. నాలాగే మాట్లాడుతూ ఇతరులను సంప్రదించి మోసాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. ఈ నెంబర్ నాది కాదు. ఈ విషయాన్ని అందరికీ స్పష్టంగా తెలియజేస్తున్నాను. ఈ నంబర్ నుంచి వచ్చే మెసేజ్‌లు, కాల్స్ పూర్తిగా నకిలీవని నేను స్పష్టం చేయాలనుకుంటున్నాను. దయచేసి అలాంటి కాల్స్‌కు ఎవరూ స్పందించకండి. ఇలా ఒకరి పేరును ఉపయోగించుకుని మోసాలకు పాల్పడటం సైబర్ నేరం అవుతుందని గుర్తుచేస్తున్నాను. ఈ నెంబర్ నుంచి ఎవరికైనా ఫోన్ వస్తే.. డైరెక్ట్‌గా నన్ను లేదా నా టీమ్‌ను సంప్రదించండి. ఇలాంటి మోసపూరిత, తప్పుదారి పట్టించే కార్యకలాపాలలో పాల్గొన్న వారి పట్ల తప్పనిసరిగా చర్యలు ఉంటాయి. ఆన్‌లైన్‌లో ఇలాంటి వారితో ఎప్పటికీ అప్రమత్తంగా ఉండాలి. 'అని ఆమె పేర్కొన్నారు. కాంతార చాప్టర్ 1 విజయం తర్వాత రుక్మిణి వసంత్ చేతిలో భారీగా సినిమాలు ఉన్నాయి. ప్రస్తుతం ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్‌లో ఆమె బిజీగా ఉంది. ఈ సినిమాతో పాటు మణిరత్నం విజయ్ సేతుపతి ప్రాజెక్ట్ చేయబోతుంది. కన్నడ హీరో యశ్ నటిస్తున్న పాన్ ఇండియా చిత్రంలో కూడా రుక్మిణి నటిస్తుంది. ఈ మూవీని గీతూ మోహన్‌దాస్ తెరకెక్కిస్తున్నారు.

# నా ప్రియుడి కోసం తూటాకైనా ఎదురెళ్తా..



సోషల్ మీడియాలో ది గర్ల్‌ఫ్రెండ్ సినిమా టాక్ చూస్తుంటే రష్మిక మందన్నా ఖాతాలో మరో హిట్టు పడినట్లే కనిపిస్తోంది! మొన్నటివరకు థామా, ఇప్పుడు ది గర్ల్‌ఫ్రెండ్‌తో మంచి జోష్ మీదుంది. వీటన్నింటికన్నాముందు విజయ్ దేవరకొండతో ఎంగేజ్‌మెంట్ న్యూస్‌తో వార్తల్లోకెక్కింది. తాజాగా ఓ చిట్ చాట్‌లో తన భాగస్వామికి ఉండాల్సిన లక్షణాల గురించి మాట్లాడింది రష్మిక.

### యుద్ధానికైనా రెడీగా ఉండాలి

'నిజాయితీగా చెప్పాలంటే నా భాగస్వామికి నన్ను లోతుగా అర్థం చేసుకునే శక్తి ఉండాలి. ప్రతి విషయాన్ని నావైపు నుంచి ఆలోచించి అవగాహన చేసుకోగలగాలి. పరిస్థితులను దాటుకుంటూ అన్నింటినీ అర్థం చేసుకుంటే చాలు. మనిషి మంచివాడై ఉండాలి. నాకోసం యుద్ధం చేయడానికి కూడా వెనుకాడనివాడై ఉండాలి. అలాంటి మనిషి కోసం నేను తూటాకైనా ఎదురెళ్తాను' అని రష్మిక చెప్పుకొచ్చింది.

### విజయ్ దేవరకొండను పెళ్లాడతా..

డేటింగ్, పెళ్లి గురించి మాట్లాడుతూ.. యానిమేషన్ క్యారెక్టర్ నరుటోతో డేట్‌కు వెళ్తా.. విజయ్ దేవరకొండను పెళ్లి చేసుకుంటా.. అని చెప్పుకొచ్చింది. రష్మిక విజయ్ అక్టోబర్‌లో నిశ్చితార్థం చేసుకున్నారు. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించనప్పటికీ పరోక్షంగా దానిగురించి మాట్లాడుతూనే ఉన్నారు. వీరి పెళ్లి వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఉండనున్నట్లు తెలుస్తోంది. వీళ్లిద్దరూ గీతా గోవిందం, డియర్ కామ్రేడ్ చిత్రాల్లో జంటగా నటించారు.

# రీసెంట్ టైంలో బెస్ట్ హారర్ మూవీ..



గత కొన్నేళ్లుగా హారర్ సినిమాల ట్రెండ్ కొనసాగుతోంది. కానీ దీనికి కామెడీ మిక్స్ చేసి తీస్తున్నారు. అలా కాకుండా కేవలం హారర్ ఎలిమెంట్స్‌తో తీసి వేరే లెవల్లో భయపెట్టిన చిత్రాలంటే అరుదు. ఇప్పుడు అలా ప్యూర్ హారర్ కాన్సెప్ట్‌తో తీసిన మూవీ 'డీయస్ ఈరే'. ఇదో మలయాళం సినిమా. అక్టోబరు 31న అక్కడ రిలీజైంది. వారం ఆలస్యంగా అంటే నవంబరు 7న తెలుగులో థియేటర్లలోకి వచ్చింది. ఇంతకీ ఇది ఎలా ఉందనేది రివ్యూలో చూద్దాం.

### కథేంటి?

రోహన్ (ప్రణవ్ మోహన్‌లాల్) ఓ ఆర్కిటెక్ట్. బాగా డబ్బున్న ఫ్యామిలీ కుర్రాడు. తల్లిదండ్రులు అమెరికాలో ఉంటారు. ఇతడేమో ఇక్కడ పెద్ద ఇంట్లో ఒంటరిగా నివసిస్తుంటాడు. ఖాళీ టైంలో పార్టీలు, ఫ్రెండ్స్ అని ఎంజాయ్ చేస్తుంటాడు. ఓ రోజు రోహన్ క్లాస్‌మేట్ కని(సుస్మితా భట్) బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంటుంది. దీంతో ఆమె కుటుంబాన్ని పరామర్శించేందుకు రోహన్, అతడి ఫ్రెండ్ కని ఇంటికి వెళ్లొస్తారు. అప్పటినుంచి రోహన్ ఇంట్లో రాత్రిపూట గజ్జెల శబ్దాలు వినిపిస్తుంటాయి. కని ఆత్మనే తనని వేధిస్తోందని రోహన్ భావిస్తుంటాడు. అసలు ఈ ఆత్మ ఎవరిది? ఎందుకు రోహన్ వెంటపడుతోంది? కని పొరుగింటి వ్యక్తి మధు(జిబిన్ గోపీనాథ్), రోహన్‌కి ఎలాంటి సాయం చేశాడు? చివరకు ఏమైందనేదే మిగతా స్టోరీ.

### ఎలా ఉందంటే?

హారర్ సినిమా అనగానే ఓ ఫార్మాట్ ఉంటుంది. ఓ దెయ్యం, దానికో ఫ్లాష్ బ్యాక్, అది హీరో లేదా హీరోయిన్‌ని వేధించడం.. చివరకు దాని నుంచి బయటపడటం.. దాదాపు ఇదే పాయింట్‌తో చాలా వరకు తీస్తుంటారు. 'డీయస్ ఈరే' కూడా దీనికి మినహాయింపు ఏం కాదు. కానీ చూస్తున్న ప్రేక్షకుడిని ఎంతవరకు భయపెట్టామా అనేది కీలకం. ఈ విషయంలో 'డీయస్ ఈరే' టీమ్‌కి నూటికి నూటి మార్కులు వేయొచ్చు. ఎందుకంటే ఆ రేంజులో భయపెట్టారు. కొన్ని సీన్లలో అయితే వణికిపోతాం.

సినిమా మొదలైన కాసేపటివరకు కథలో పెద్ద కదలిక ఉండదు. రోహన్, అతడు చుట్టూ ఉంటే ప్రపంచాన్ని పరిచయం చేశారు. కని ఆత్మహత్య చేసుకోవడం, ఆమె ఇంటికి రోహన్ వెళ్లడంతో అసలు కథ మొదలవుతుంది. కని హెయిన్ పిన్‌ని రోహన్ తన ఇంటికి తీసుకొస్తాడు. అప్పటినుంచి ఓ ఆత్మ రోహన్‌ని భయపెడుతూ ఉంటుంది. ఆ దెయ్యం చూపించే సీన్‌తో ఇంటర్వెల్ కార్డ్ పడుతుంది. సెకండాఫ్‌లో దెయ్యం ఎవరు? దాన్ని రోహన్ ఎలా ఎదుర్కొన్నాడు అనే అంశాలు చూపిస్తారు. అయితే సెకండాఫ్‌లో ప్రతి సీన్‌లోనూ నెక్స్ట్ ఏం జరగబోతుందా అని ఒకటే ఆత్రుత. చివరి 20 నిమిషాలైతే సీట్ ఎడ్జ్ థ్రిల్ ఎక్స్‌పీరియెన్స్ ఇస్తుంది. సీటు నుంచి మనల్ని కదలం. ఊపిరి కూడా తీసుకోకుండా చూస్తాం. అప్పటివరకు నిదానంగా సాగిన సినిమా కాస్త క్లైమాక్స్‌లో పరుగెడుతుంది.

ఈ సినిమాలో మెయిన్ ట్విస్ట్ (చెబితే స్పాయిలర్ అవుతుంది)ని పలు సందర్భాల్లో మనం వార్తల్లో చూసే ఉంటాం. ఇంత చిన్న పాయింట్‌ని తీసుకుని ఓ హారర్ మూవీ తీయడం అంటే మాటలు కాదు. అదే టైంలో మలయాళ చిత్రాలపై ఎప్పుడు ఉండే కంప్లైంట్ ఇందులోనూ ఉంటుంది. చాలా అంటే చాలా నిదానంగా మూవీ సాగుతుంది. అసలు కని ఏ కారణంతో చనిపోయిందో రివీల్ చేయలేదు. చివర్లో పార్ట్ 2 ఉంటుందనే హింట్ ఇచ్చారు. బహుశా సీక్వెల్‌లో ఆ విషయం రివీల్ చేస్తారేమో?

కని తమ్ముడు ఓ సందర్భంలో రోహన్ ఇంటికొస్తాడు. అక్కడి ఆత్మ కారణంగా కిరణ్ పై ఫ్లోర్ నుంచి కిందపడిపోతాడు. ఆ విజువల్స్ చూస్తే మన ఒళ్లు జలదరిస్తుంది. క్లైమాక్స్‌లో కని పొరుగింటికి రోహన్ వెళ్తాడు. ఆ సీన్స్ చూస్తున్నంతసేపు కళ్లు తిప్పుకోలేం. ఓ వైపు ఆశ్చర్యం, మరోవైపు భయమేస్తుంది.

# మనసు బాగోలేకపోతే శ్మశానానికి వెళ్లి వస్తా..

మనసు బాలేకపోతే బయటికి షికారుకి వెళ్లి రావడం.. సినిమాకి వెళ్లడం. ట్రావెలింగ్‌కి వెళ్లడం చూస్తూ ఉంటాం. కానీ తన మనసు బాలేగకపోతే శ్మశానానికి వెళ్లి వస్తానని చెబుతుంది టాలీవుడ్ బ్యూటీ కామాక్షి భాస్కర్ల. పొలిమేర సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ భామ తన సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గొనగా.. ఈ ఇంటర్వ్యూలో తన పర్సనల్ లైఫ్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. కామాక్షి మాట్లాడుతూ.. నా మనసు బాలేనప్పుడు బాగా డిప్రెషన్‌లోకి వెళ్లినప్పుడు శ్మశానానికి వెళ్లి వస్తుంటా. అక్కిడికి వెళితే ఒక తెలియని ప్రశాంతత దొరుకుతుంది. చాలా ఎనర్జీ వస్తుంది. మైండ్ కూడా ఎంతో రిలీఫ్‌గా అనిపిస్తుందంటూ ఈ భామ చెప్పకొచ్చింది. అయితే కామాక్షి మాటలను విన్న నెటిజన్లు.. హారర్ సినిమాలు చేసి చేసి కామాక్షి అందులోనే జీవిస్తుందంటూ కామెంట్లు చేస్తున్నారు. సినిమాల విషయానికి వస్తే.. కామాక్షి ప్రస్తుతం అల్లరి నరేష్‌తో కలిసి '12ఎ రైల్వే కాలనీ' అనే థ్రిల్లర్ సినిమాలో నటిస్తుంది. ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. నాని కాసరగడ్డ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020,
PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com